@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
హైదరాబాద్
బుధవారం 3 సెప్టెంబర్ 2025
సంపుటి : 1
సంచిక : 73
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
9515342857, 8919771016

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు,
నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




# రేవంత్ మాస్టర్ ప్లాన్

- రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు
- అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి
- ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి
- తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది.
- సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని.. వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం.



## కేసీఆర్ ఆదేశాలతో
# కవిత సస్పెన్షన్

- గత కొంతకాలంగా పార్టీ లైన్ దాటి ఆమె వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే
- అయితే కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతోందనే ఈ నిర్ణయం
- కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలోఉన్నందున బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించింది
- తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం

## ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల
# రుణం తీర్చుకుంటాం

- రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారు
- ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారు
- "భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు
- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు.



హైదరాబాద్

రైతులకు ఉచితవిద్యుత్‌పై మాజీ సీఎం వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ - మిగతా3లో



## మనల్ని ఎవరూ ఆపలేరు.. వృద్ధిరేటుపై ప్రధాని మోదీ

- ఆర్థికస్వార్థం వల్ల ఎన్ని సవాళ్లు ఎదురైనా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది
- ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోంది

## ఉద్యోగ సంఘాల జేపీసీతో భట్టి, శ్రీధర్‌బాబు చర్చలు..
# ఛలో హైదరాబాద్ వాయిదా



హైదరాబాద్

సచివాలయంలో ఉద్యోగ సంఘాల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు చర్చించారు. ఈనెల 8న విధివిధానాలు ఖరారు చేసి, త్వరలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ హామీ ఇచ్చింది. టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని మంత్రి వర్గ ఉప సంఘం తెలిపింది. పెండింగ్ బిల్లుల విడుదల, నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు హామీ లభించింది. విజిలెన్స్, ఏసీబీ కేసులతో రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 8 నుంచి 19 వరకు చేపట్టనున్న జిల్లా బస్సు యాత్ర, 12న ఛలో హైదరాబాద్ వాయిదా వేస్తున్నట్టు ఉద్యోగ సంఘాల ఐకాస తెలిపింది.



## వాళ్ల ఆస్తుల తగాదాలతో
# మాకేం సంబంధం లేదు

- ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారం
- ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయి
- ప్రజలు మా వెంట ఉన్నారు
- ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదు.

మహేశ్‌కుమార్ గౌడ్



## రెండు కత్తుల సావాసం!

- భారత్, చైనాలను దగ్గర చేస్తున్న అమెరికా వ్యవహారశైలి
- ఆర్థిక వ్యవస్థల పటిష్ఠతకు దోహదపడే అవకాశం
- జనాభా పరంగా అతి పెద్ద దేశాల కలయిక సానుకూలమే

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

**- ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది**

**- కుబీర్ మండల కాంగ్రెస్ నాయకులు**

నిర్మల్ జిల్లా (సెప్టెంబర్ 2) మీ వార్త ప్రతినిధి

బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయమని ఆ ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని కుబీర్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. అసెంబ్లీ సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీల బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తూ పేదలకు అండగా ఉంటుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాన్, మాజీ జెడ్పిటిసి శంకర్ చౌవాన్, మాజీ పిఏసిఏస్ చైర్మన్ రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ హైమద్, ఏఎంసీ డైరెక్టర్లు అరుణ్, రజ సింగ్, మాజీ సర్పంచులు బంక ఆనంద్, దత్తు గౌడ్, మీరా విజయ్ కుమార్, దేవేందేర్, దత్తురం పాటేల్, మాజీ ఎంపిటిసి నాగలింగం, మైనార్టీ నాయకులు జావిద్ ఖాన్, రావుప్, సీనియర్ నాయకులు పెంటాజి, సూది రాజన్న, సాయినాథ్, సాయినాథ్, మల్లేష్, సాహెబ్ రావు పటేల్, గంగయ్య, బాలాజీ, ఆల్కే దత్తు, మహేష్, దత్తాత్రి, బాల ఆనంద్, మిలింద్, బక్కన్న తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి:

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**

మీ వార్త న్యూస్ 02సెప్టెంబర్ : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కుడా చైర్మన్, బల్దియా కమిషనర్ లతో కలిసిసంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కలెక్టర్

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ, చెరువులకు ఎఫ్టిఎల్ ల ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ... కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డితో కలిసి గతంలో పలుమార్లు సందర్శించి ఏకవీరదేవి దేవాలయాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుటకు చేయాల్సిన పనులపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఏకవీర దేవి దేవాలయం చుట్టూ ఫెన్సింగ్ పూర్తయిందని, ప్రధాన ద్వారం, రహదారి ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలుపగా ఇంకను మిగిలి ఉన్న విద్యుత్, మంచినీటి, సూచిక బోర్డులు, గ్రామంలోని విగ్రహాలను సేకరించడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రపంచ పర్యాటక దినోత్సవం అయినా సెప్టెంబర్ 27 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఉర్స్ గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. నగర ప్రజలు సాయంత్రం వేళల్లో సేద తీర్చుటకు గాను రంగసముద్రం చెరువు నకు రోడ్డు వెంబడి ఆసుకొని రోడ్డువైపు వాకింగ్ ట్రాక్, సీటింగ్, తదితర ఏర్పాటు చేస్తూ రంగసముద్రం చెరువు నుండి రంగాలీల మైదానం వరకు అనుసంధానం చేస్తూ రంగాలీల మైదానంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.



## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు లపై పెట్టిన కేసు విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలి.

మీ వార్త న్యూస్ 02సెప్టెంబర్ : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

కేసు విచారణలో జాప్యం చేసిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. తక్షణమే నిధులు రికవరి చేసి క్లబ్ అక్కౌంట్ కు జమచేయాలి.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతి సింగ్ కు వినతిపత్రం అందించిన ఐజేయూ. ప్రెస్ క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన క్లబ్ పూర్వ అధ్యక్ష-కార్యదర్శి తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లులపై సుబేదారి పోలీస్ స్టేషన్లో గతంలో ఫిర్యాదు చేయటంతో అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని వివరించారు. వారి నుండి సొమ్ము రికవరీ చేయకపోవటం, చట్టపరమైన చర్యలు తీసుకోకపోవటంతో వారు క్లబ్ సభ్యులను తప్పుదోవ పట్టించేలా ప్రవర్తిస్తూ, తప్పుడు ప్రకటనలు చేస్తూ ఇష్టారీతిన పలువురు సభ్యులను దర్భాషలాడుతున్నారు. సభ్యులకు సంబంధించిన సొమ్మును దిగమింగిన వారి నుండి రికవరీ చేసి జర్నలిస్టులకు తగిన న్యాయం చేయగలరని కోరారు. దసరాలోగా దుర్వినియోగమైన నిధులను రికవరీ చేసి క్లబ్ కు జమచేస్తే ఆ డబ్బులను "దసరా" పండగకు ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులకు కానుకగా అందిచనున్నామని సీపీకి వివరించారు. కేసు విచారణ పురోగతి విషయంలో నిందితులకు పరోక్ష సహకారం అందించిన పోలీసు అధికారులపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు విచారణను "ఐపీఎస్"అధికారికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు నిర్ణయించామని వివరించారు. కాగా నిధులు దుర్వినియోగం చేసిన వ్యక్తులు క్లబ్ లో ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని చెప్పారు. అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, తక్షణమే నిధులు రికవరీ చేయించాలని కోరారు. ఈ వినతిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి తక్షణమే పోలీసు అధికారులను కేసు దర్యాప్తు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో TUWJ(IJU) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, కొండెం రవీందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య. బండారి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ పార్టీ కాదు
# తెలంగాణ ప్రజల పార్టీ

**- అతిక్రమిస్తే కార్యకర్తలైనా, కన్నకూతురైనా ఒక్కటే**

**- మండల కన్వీనర్ పడకంటి ధాత్త్రద్రి:-**

కుంటాల మండలం మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 02



బీ ఆర్ ఏస్ పార్టీ ఎంఎల్ సి. కవిత తీరు ఇటీవల కాలంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు, పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున కన్నకూతురు అని కూడా చూడకుండా తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిర్ భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి టి రవీందర్ రావుకు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి మాట్లాడుతూ కేసీఆర్ తలపెట్టిన ప్రతి ఒక్క పథకం పేదలకు అందే దిశగా కార్యకర్తలు పని చేయాలి గాని పార్టీకి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరిస్తే ప్రతి ఒక్క కార్యకర్త పరిస్థితి ఇలాగే ఉంటుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు బి అర్ స్ కుంటాల మండల కన్వీనర్ పడకంటి దత్తు ఉపసర్పంచ్ రమేష్ రజనీకాంత్ వంశీ కృష్ణ ప్రవీణ్ ముఖేష్ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పతనం ప్రారంభమైంది..:చల్లా ధర్మారెడ్డి..



మీ వార్త పరకాల ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మంగళవారం నియోజకవర్గంలోని దామెర మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పండుగ శ్రీనివాస్,పండుగ సమత (వార్డ్ మెంబర్), మోర్తాల బాబురావు,గోల్కొండ స్వామి,గోల్కొండ నరేష్ లతో పాటు మరికొంత మంది ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని అందుకే ఆ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో కాంగ్రెస్ పతనం ప్రారంభం అవుతుందన్నారు .ప్రజలంతా మళ్ళీ బిఆర్ఎస్ కు మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారని,వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గులాబి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గండు రాము,మాజీ వైస్ ఎంపీపీ ఎండి జాకీర్ అలీ,మాజీ సర్పంచి పున్నం సంపత్,గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగాని రాజు,కార్యదర్శి పంచగిరి రాజుకుమార్,నాయకులు పున్నం రమేష్,ఇటుకల బాబురావు,ఇటుకల చిన్న రాజు,శ్రీధర్,గోల్కొండ సారంగం,మోర్తాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సూచనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు- తాడూర్ ఎస్సై గురుస్వామి

**- డీజే లకు పర్మిషన్ లు లేవు తాడూర్ ఎస్సై గురు స్వామి**

**- వినాయక మండపం నిర్వాహకులకు హెచ్చరిక**

**- వినాయకుని దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలి,**

**- ఊరేగింపు సమయంలో సమన్వయం పాటించాలి**

**- ఎటువంటి గొడవలు అల్లర్లు జరగకుండా చూసుకోవాలి,**

మీ వార్త సెప్టెంబర్ 2 కల్వకుర్తి ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై గురు స్వామి మాట్లాడుతూ, డీజే లకు అనుమతులు లేవని వినాయక మండపం నిర్వహకులు పోలీసు వారికి సహకరించాలని వినాయకుని నిమర్జనం భక్తి శ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అన్యోన్యంగా ఆహ్లాదకరంగా నిర్వహించాలని అంతే గాని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరు కూడా కార్యక్రమాలు చేయకూడదని, మండపం నిర్వాహకులు పోలీసుల నిఘా ఉంటుందని కాబట్టి తాడూర్ మండల పరిధిలోని పరిసర గ్రామాల్లో డీజే లకు అనుమతులు లేవని ఎవరైనా పోలీసుల సూచనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామంటూ తాడూరు ఎస్సై గురు స్వామి పేర్కొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారినీ కలిసిన TNGOs జిల్లానాయకులు



మీ వార్త న్యూస్ 02సెప్టెంబర్ : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన .హెచ్ .వి .ఎన్.పి.దక్షణ మూర్తి నీ మహబూబాబాద్ TNGOs స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శ్రీ. ఎం .గణేష్, సెక్రటరీ. ఎం .డి .ముజాహిద్ అలీ , సన్మానించి శుభాకాంక్షలు తెలుపడం జరిగినది . ఈ కార్యక్రమము లో యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్స్ శ్రీ. సి. హెచ్ .శ్రీనివాస్ , ఎస్ .బి. శ్రీనివాస్, రమేష్ తడితురులు పాల్గొన్నారు .

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..



మీ వార్త పరకాల ప్రతినిధి

ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పరికి రాజయ్య,ఎంబటి వీరక్క,మేక బుచ్చమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న భీరం కొమురారెడ్డి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులున్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టు పట్ల దుష్ప్రచారం మానుకోవాలి

**- నిర్మల్ లో రాస్తారోకో చేసిన బిఆర్ఎస్ నేతలు**

**- నియోజకవర్గం ఇంచార్జి రామ్ కిషన్ రెడ్డి :-**

మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 02



నిర్మల్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ నేతలు భారీ ఎత్తున ర్యాలీ తీశారు ఆర్డీవో కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు అనంతరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం పట్ల చేస్తున్న దుష్ప్రచారాలన్నీ మానుకోవాలని మాజీ సీఎం కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కాలేశ్వరం కేసును సిబిఐకి అప్పగించి లేనిపోని తప్పుడు కేసులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని మాయమాటలు చెప్పిన తెలంగాణ ప్రజలకు కాలేశ్వరం వల్ల రైతులకు ఇంత మేలు జరిగిందన్న విషయం తెలంగాణ ప్రజలకే తెలుసని ఈ సందర్భంగా ఆయన చెప్పుకోచ్చారు దమ్ము ధైర్యం ఉంటే కేసీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోవాలని అన్నారు అనవసరంగా ఆయనపై దుష్ప్రచారం చేయడం సబాబు కాదని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారుగొండ రాము భూషణ్ రెడ్డి ,డాక్టర్ సుభాష్ రావు, గంద్రత్ రమేష్ , అక్రమ్ అలీ, నజీరుద్దీన్, మొహమ్మద్ నయీమ్, మహబూబ్, మాసూద్ అలీ ఖాన్, జుబైర్ ఖాన్, మొహమ్మద్ బిన్ అలీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేవంత్ మాస్టర్ ప్లాన్

**హైదరాబాద్ :** రాజకీయాల్లో వ్యూహాత్మక నిర్ణయాలే కీలకం. రాజకీయ ప్రత్యర్థుల్ని కట్టడి చేసేందుకు చేతికి వచ్చే ఆయుధాలను ఎవరూ పక్క పార్టీలకు ఇవ్వరు. అందుకే చాలా కేసుల్లో దమ్ముంటే విచారణ సీబీఐకి ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తూ ఉంటాయి. ఎందుకు ఆ కేసులను సీబీఐ తీసుకుని కోల్డ్ స్టోరేజీలో పడేయడానికా అన్న కౌంటర్లు వస్తూంటాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ ఇదే రాజకీయం జరిగింది. అలాంటి రాజకీయం ప్రారంభం కాక ముందే కాళేశ్వరంపై విచారణను సీబీఐకి అప్పగిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అసెంబ్లీలోనే నిర్ణయం తీసుకున్నారు. సీబీఐ సహా కేంద్ర దర్యాప్తు సంస్థలు బీజేపీ గుప్పిట్లో ఉన్నాయని.. వారు ఏం చెబితే ఆ దర్యాప్తు అవి చేస్తాయనేది కాంగ్రెస్ పార్టీ విధానం. రాహుల్ సహా ఎంతో మంది అలాంటి విమర్శలు చేశారు. అయితే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అత్యంత తీవ్ర కేసుగా పరిగణిస్తున్న కాళేశ్వరంను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కాళేశ్వరంలో తీవ్రమైన అవినీతి ఉందని లక్ష కోట్ల స్కాం అని చెబుతున్న కాంగ్రెస్ ఇందులో కీలకమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. కానీ అ అవకాశాన్ని వదులుకుంది. బీజేపీ గుప్పిట్లో పెట్టేందుకు సిద్ధమయింది. రేవంత్ రెడ్డి రాజకీయాలను ఎవరూ తక్కువ అంచనా వేయలేరు. తెలంగాణలో ముఖాముఖి పోటీ ఉంటేనే కాంగ్రెస్ కు మేలు అని ఆయన భావిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నరా?. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టులో నేరుగా కేసీఆరే తప్పు చేశారని వచ్చింది. ఇప్పుడు సీబీఐ విచారణ చేస్తే మొదటగా కేసీఆరే ఇబ్బంది పడతారు. తమ చేతికి మట్టి అంటకుండా రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి ఎరగా వేశారన్న అభిప్రాయాన్ని కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రెండు రకాలుగా ప్రయోజనాలు కల్పించనుంది. కేసీఆర్ ను జైలుకు పంపాలన్నది ఆయన పొలిటికల్ టార్గెట్లలో ఒకటి. కానీ ఆయన నేరుగా చర్యలు తీసుకోలేరు. ఏ కేసులో అరెస్టు చేసిన



అది రాజకీయ కక్ష సాధింపుగా ప్రజల్లోకి వెళ్తుంది. అది బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ప్లస్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీకి మైనస్ అవుతుంది. అదే బీజేపీకి చాయిస్ ఇవ్వడం వల్ల .. చర్యలు తీసుకుంటే తనత టార్గెట్ ?చ్ అయినట్లుగా అవుతుంది. ఒక వేళ బీజేపీ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే.. అది కూడా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ అయ్యే అవకాశం ఉంది. ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని..తాము సీబీఐకి ఇచ్చినా పట్టించుకోవడం లేదని.. ఆరోపించవచ్చు. అప్పుడు ఆ రెండు పార్టీలని ఒకే గాటన కట్టి.. తమ రాజకీయ ప్రయోజలను కాపాడుకోవచ్చు. రేవంత్ రెడ్డి బహుముఖ వ్యూహంతోనే ఈ విషయాన్ని సీబీఐకి సిఫారసు చేశారని అర్థమవుతుంది. సీబీఐ విచారణ ప్రారంభమైన తర్వాతే చాలా అంశాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మరో వైపు కాళేశ్వరం' కేసును సీబీఐకి అప్పగిస్తూ కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రెండు రోజుల పాటు ఆందోళనలకి దిగాలని పిలుపునిచ్చారు. దీనిపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో స్పెషల్ టెలి కాన్ఫరెన్స్ కూడా నిర్వహించికి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి.. నదీ జలాలను ఆంధ్రాకు తరలించాలని రేవంత్ కుట్రలు చేస్తున్నారని, ఇదంతా బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రని, దీన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని అన్నారు. నిన్నటి దాకా సీబీఐకి వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్క రోజులోనే మాట ఎందుకు మార్చారని.. దాని వెనకున్న శక్తులు, వాటి ఉద్దేశం ఏంటో ప్రజలకి తెలియజెప్పాలని పార్టీ శ్రేణులకి నిర్దేశించారు. కేసులు, అరెస్టులు బీఆర్ఎస్‌కి కొత్త కాదని.. న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకంతో ఎంతటి ఆరోపణలనైనా ఎదుర్కొంటామని కేటీఆర్ అన్నారు. ఇక కేటీఆరే స్వయంగా పిలుపునివ్వడంతో మండల, జిల్లా స్థాయిలో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకాలు, బైక్ ర్యాలీలు చేయడం మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే కేటీఆర్ ఇదే విషయంపై చేసిన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ.. 'రాహుల్ గాంధీ, మీకు మీ సీఎం ఏం చేస్తున్నారో తెలుసా? కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించారు. ఏ సీబీఐనైతే బీజేపీ 'ప్రతిపక్షాల నిర్మూలన సెల్' అన్నారో అదే సీబీఐకి అప్పగించారు. అయితే ఎలాంటి కుట్రలు చేసినా న్యాయపరంగా, రాజకీయంగా పోరాడుతూనే ఉంటాం. న్యాయవ్యవస్థపై, ప్రజలపై మాకు పూర్తి నమ్మకం ఉంది' అని కేటీఆర్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. అలాగే ఈ ట్వీట్‌కి రాహుల్ గాంధ 2024లో రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ స్క్రీన్ షాట్‌ని కూడా ట్యాగ్ చేశారు.

# హరీష్ కు సోషల్ మీడియా సపోర్ట్

**మెదక్:** కాళేశ్వరం అవినీతిపై సిబిఐ ఏం తేల్చనుందో పక్కనపెడితే, ఆ సిబిఐ ప్రభావం ఆదిలోనే బిఆర్ఎస్ పార్టీలో పెను దుమారం రేపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అదే పార్టీ కీలక నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై చేసిన విమర్శలతో పార్టీలో ఊహించని పరిణామాలు చకచకా జరిగిపోతున్నాయి. ఇన్నాళ్లు భరించాం, కేసీఆర్ కూతురు కాబట్టే ఊరుకున్నాం. ఇంక చాలు, కవితపై చర్యలు తీసుకోవాల్సిందేనంటూ ఓ వైపు పార్టీ నేతలు అధినేతపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తుంటే.. మరోవైపు కవిత విమర్శల తరువాత బిఆర్ ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా మాత్రం కవితను దూరం పెట్టేసింది. హరీష్ రావుపై కవిత తీవ్ర స్దాయిలో విమర్శలు చేసిన కొద్దిసేపటికే బీఆర్ ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా చీ లో ఆశక్తికర పోస్ట్ పెట్టింది. హరీష్ రావు నిన్న అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పై అధికార పార్టీ విమర్శలకు తిప్పికొడుతున్న వీడియో పోస్ట్ చేసింది. ఇది ఆరడుగుల బుల్లెట్ అంటూ హరీష్ రావు ను ఓ రేంజిలో పైకెత్తింది. సింహం సింగిల్ గానే వస్తుందన్నట్లుగా కాళేశ్వరంపై కాలేశ్వరంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాన్ని అసెంబ్లీ సాక్షిగా ఆధారాలతో సహా తిప్పికొడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు అంటూ వీడియో పోస్ట్ చేసింది బిఆర్ ఎస్ పార్టీ..బీఆర్ ఎస్ పోస్ట్ చేసిన వీడియోలో హరీష్ రావుకు ఓ రేంజ్ లో ఎలివేట్ చేసారు. కాలేశ్వరం రిపోర్టులో 600 పేజీలకు , ఒక్కొక్క అక్షరానికి నేను సమాధానం చెబుతానంటూ హరీష్ రావు , కాంగ్రెస్ నేతలకు ఇచ్చిన కౌంటర్ డైలాగ్ తో , వరుస పంచ్ లతో ఆ వీడియో ఉంది. ఓవైపు కేసీఆర్ కుమార్తె, ఆపార్టీ ఎమ్మెల్సీ కవిత, హరీష్ రావుపై తీవ్ర ఆరోపణలు చేసిన కొద్ది సేపటికే హరీష్ ను ఆకాశానికెత్తడంతో ఓ క్లారిటీ ఇచ్చేసింది. ఎవరు ఏమాన్నా.. బిఆర్ ఎస్ మద్దతు హరీష్ రావుకే ఉంటుందని క్లారిటీ ఇచ్చినట్లయింది. బిఆర్ ఎస్ పోస్ట్ క్రింద అంతే స్దాయిలో హరీష్ రావుకు మద్దతుగా బిఆర్ ఎస్ క్యాడర్ కామెంట్స్ చేయడం ఆశక్తిగా మారింది. తెగేదాకా లాగేశారు.. ఇక మిగిలింది యాక్షన్ తీసుకోవడం మాత్రమే. ఆలస్యం వద్దు.. ప్రకటన చేయడం ఖాయమంటూ , కవితపై వేటు తప్పదనే



వార్తలు చక్కర్లు కొడుతున్న నేపధ్యంలో బిఆర్ ఎస్ సోషల్ మీడియా సైతం హరీష్ కు మద్దతు పలకడంతో కవిత ఇకపై అధికారికంగా కూడా ఒంటరే అనే భావన క్యాడర్ లోకి తీసుకెళ్లింది బిఆర్ ఎస్ . ఇదిలా ఉంటే బిఆర్ ఎస్ అధికారిక వాట్సప్ గ్రూపులలో సైతం కవితను అవమానించేలా బిఆర్ ఎస్ పార్టీ వ్యవహరించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా బిఆర్ ఎస్ నేతలు మీడియాతో మాట్లడిన కామెంట్స్, వీడియోలు బీఆర్ ఎస్ అధికారికి వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేస్తారు. మీడియాకు ఈ గ్రూపుల ద్వారానే సమాచారం ఇస్తారు. తాజాగా బిఆర్ ఎస్ వాట్సప్ గ్రూపులో హారీష్ రావుపై కవిత వ్యాఖ్యలు పోస్ట్ చేయడం , చేసిన కొద్ది సేపటికే డిలీట్ ఆల్ కొట్టడం చకచకా జరిగిపోయాయి. అంతేకాదు కవిత వ్యాఖ్యలు పోస్ట్ చేసిన కవిత పీర్ ను కూడా బిఆర్ ఎస్ వాట్సప్ గ్రూప్ ల నుంచి రిమూవ్ చేసేశారు. ఇలా బిఆర్ ఎస్ మీడియా రెండుగా చీలిపోయింది. కవిత తనకంటూ వేరే కుంపటి పెట్టుకోక తప్పని పరిస్దితిని తీసుకొచ్చేశారు. సోషల్ మీడియాలో దూరం పెడుతున్నారంటే దాదాపు కవితపై వేటుకు సిద్దంగా ఉన్నామనే సంకేతాలు ఇచ్చేశారనే వార్తలకు బలం చేకూరుతోంది. బీఆర్ ఎస్ నుండి కవితను సాగనంపేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారనే ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. సొంత పార్టీలో ఉంటూ,పార్టీ ఎమ్మెల్సీగా కొనసాగుతూ .. పార్టీ నేతలనే విమర్శిస్తే ఊరుకుంటుదా అధిష్టానం అనే వాదనలు ఓవైపు. ఇన్నాళ్లు చూసి చూడనట్లు ఉన్నాం కాదా.. ఇప్పుడూ అలాగే లైట్ తీసుకుందామనే సలహాలు మరోవైపు, ఇవన్నీ ఒకెత్తైతే నేరుగా హరీష్ రావుపై తీవ్ర విమర్శల తరువాత కూడా కవితను వెనకేసుకొస్తే హరీష్ రావు గుడ్ బైయ్ చెప్పేస్తారనే భయం మరోవైపు.. ఇలా ఇవ్నీ లెక్కలు వేశాక, అతి త్వరలో కవితపై చర్యలు తీసుకోక తప్పేలా లేదని బల్లగుద్ది మరీ చెబుతున్నారు సొంత పార్టీ నేతలు.

# పొంచి ఉన్న ప్రమాదం

**హైదరాబాద్ :** తెలంగాణను భారీ వరదలు ముంచెత్తాయి. గత కొద్ది రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో పాటు క్లైడ్ బరస్ట్ జరగడంతో కొన్ని జిల్లాల్లో నీరు నిలిచిపోయింది. అనేక ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ప్రధానంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉంది. వరద నీరు ఇంకా తొలిగిపోలేదు. ఇంకా కొన్ని ప్రాంతాలు నీటిలోనే నానుతున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వరద నీరు తొలిగిపోలేదు. కొద్దిగా శాంతించిన చోట ఇళ్లలో బురద పేరుకుపోయింది. దీంతో వ్యాధుల వ్యాప్తి జరిగే అవకాశముందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. కలుషిత నీరు తాగడంతో పాటు దోమల కారణంగా అనేక రకాలైన వ్యాధులు వ్యాపించే అవకాశాలున్నాయని వైద్య నిపుణులు చెబుతన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు మరియు వరదలు తెలంగాణను అతలాకుతలం చేశాయి. నదులు, వాగులు, కాల్వలు ఉప్పొంగాయి. రైల్వే ట్రాక్ లు కూడా కొట్టుకుపోయాయి. పంట పొలాలల్లో ఇసుక మేట వేసింది. ఇళ్లలోకి నీరు చేరి బురద మయంగా మారింది. ఇప్పుడిప్పుడే పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు బయలుదేరిన వారు కొందరయితే మరికొందరు వరద నీటిలోనే ఇళ్లలోనే కాలం గడుపుతున్నారు. మెదక్ జిల్లాలో రెండు రోజుల పాటు అరవై సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ చెప్పింది. ఇళ్లు, వాగులూ ఏకమయ్యాయి. అయితే ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టినా వ్యాధుల ప్రమాదం పొంచి ఉందని ఆందోళన అధికంగా ఉందివరదల తర్వాత ఎక్కడైనా వ్యాధులు సులువుగా సంక్రమిస్తాయి. కలుషిత నీటిని తాగడం వల్ల, దోమల కారణంగా అనేక రకాల వ్యాధులు వస్తాయి. అందులోనూ పశువులు కూడా పెద్ద సంఖ్యలో మరణించడంతో జంతు కళేబరాలనుంచి వచ్చే ఇన్ ఫెక్షన్లు కూడా మనుషులకు సోకే ప్రమాదముంది. ప్రజారోగ్యం ఇప్పుడు ప్రమాదంలో పడినట్లయింది. వరద నీరు ఎక్కువ కాలం నిలిచిపోవడం వల్ల దోమల వ్యాప్తితో చికెన్ గున్యా, కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంక్రమించే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వరద బాధిత ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అలాగే రక్షిత మంచినీటిని వరద బాధితులకు కొన్ని రోజుల పాటు అందచేయాలని కోరుతున్నారు. పారిశుధ్యం దెబ్బతినడం, అపరిశుభ్రవాతావరణంతో రోగాలు సంక్రమించే అవకాశముందని చెబుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

## ఎస్‌ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు. "భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలి"అని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## కేసీఆర్ ఆదేశాలతో కవిత సస్పెన్షన్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్వకుంట్ల కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. గత కొంతకాలంగా పార్టీ లైన్ దాటి ఆమె వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కవిత వ్యాఖ్యలతో పార్టీకి నష్టం కలుగుతోందనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది.

కవిత ప్రవర్తిస్తున్న తీరు తెన్నులు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలోఉన్నందున బీఆర్ఎస్ అధిష్టానం తీవ్రంగా పరిగణించిందని, తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని ప్రధాన కార్యదర్శి టీ రవీందర్‌రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ మెంబర్ సోమ భరత్‌కుమార్ పేరిట లేఖ విడుదలైంది.

బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల నుంచి కవితకు పార్టీకి మధ్య గ్యాప్ మొదలైంది. కేసీఆర్ ప్రసంగంపై ఆమె బహిరంగ లేఖ విడుదల చేయడం కలకలం రేపింది. అటుపై సోదరుడు.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైనా ఆమె అసంతృప్తి వ్యాఖ్యలు చేశారు. ఇక.. లిల్లీపుట్ అంటూ మాజీమంత్రి జగదీష్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా.. హరీష్‌రావు, సంతోష్‌రావులను ఉద్దేశించి తీవ్ర ఆరోపణలే చేశారామె.

వేటుపై కవిత రియాక్షన్.. సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ సస్పెన్షన్ విధించడంతో ఎమ్మెల్సీ కవితపై భవిష్యత్ కార్యచరణపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఉత్కంఠకు తెరదించుతూ రేపు (బుధవారం) మధ్యాహ్నం 12గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యచరణను ప్రకటించనున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ నుంచి కవితను స్పస్పెండ్ చేస్తూ బీఆర్ఎస్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కవిత పార్టీకి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని హైలెట్ చేస్తూ బీఆర్ఎస్ నోట్‌ను విడుదల చేసింది. ఆ నోట్‌లో కవితపై వేటు గల కారణాల్ని ప్రస్తావించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి ఎమ్మెల్సీ కవిత రాజీనామా చేసే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. తనని సస్పెండ్ చేస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కవిత ఈ కీలక నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం. ఇదే అంశంపై కవిత స్వయంగా మీడియా ఎదుట వెల్లడించే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా అంశంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## వాళ్ల ఆస్తుల తగాదాలతో మాకేం సంబంధం లేదు



**హైదరాబాద్:** భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెండ్ కావడంపై తాము స్పందించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆమెపై సస్పెన్షన్ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని చెప్పారు. ఆస్తులు, వాటాల్లో వారి మధ్య తగాదాలున్నాయని గతంలోనే తాను చెప్పినట్లు గుర్తు చేశారు. ఆ తగాదాలే సస్పెన్షన్‌కు దారి తీసి ఉండొచ్చన్నారు. "కొందరు కవిత వెనుక ఉన్నామన్నారు. మరికొందరు హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నామని చెబుతున్నారు. కానీ, మేం ప్రజల వెంట ఉన్నాం. మిగతా ఎవరి వెనకాల లేము. మేం ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. ప్రజలు మా వెంట ఉన్నారు. ఎవరికో వత్తాసు పలకాల్సిన అవసరం మా పార్టీకి, సీఎంకు లేదు. అవినీతిపరులందరినీ దూరం పెడతాం. కేసీఆర్ కుటుంబం కూడా అవినీతిలో కూరుకుపోయింది. అవినీతి సంపదలో వాటాల విషయంలో తగాదా వచ్చినట్లుంది. వారి తగాదాలతో మాకు సంబంధం లేదు"అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మీ వార్త న్యూస్ 02 సెప్టెంబర్ :వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలిహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హనుమకొండ: వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజులపాటు ( సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తి చేయడానికి ఇంకెంత సమయం పడుతుందని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడు లస్కర్ శీను కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన- కాయితి ఆశాదీప్ రెడ్డి

మీ వార్త సెప్టెంబర్ 2 కల్వకుర్తి ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన లస్కర్ శీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న కాయితి ఆశా దీప్ రెడ్డి వెంటనే స్పందించి ఆయన కుటుంబానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు, అంతే కాకుండా లస్కర్ శీను కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, జయ సింహా రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాలక్రిష్టి, ఆనంద్, అశోక్, మల్లేష్ గౌడ్, పాండు, జహంగిర్, జంగయ్య, ఇదమయ్య కృష్ణయ్య, బాల స్వామి, సర్వేశ్వర్, ఆంజనేయులు,చంద్రయ్య, వెంకటయ్య, కిష్టయ్య, సుల్తాన్, జావిద్, శివ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తోట సాగర్ ను ఫోనులో పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




మీ వార్త సెప్టెంబర్ 02 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

బిజెపి నాయకుడు ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డు కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారోగ్య బారిన పడ్డారు. కరీంనగర్ లోని మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవసరమైన వైద్య పరీక్షలను చేపట్టి తోట సాగర్ కు స్టంట్ వేశారు.తోట సాగర్ అనారోగ్య విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో బండి సంజయ్ కుమార్ మాట్లాడి తోట సాగర్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## అలియాబాద్‌లో హెూమం అన్నదానం.

మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో శాతరాశి సనత్ కుమార్ పటేల్ పర్యవేక్షణలో బొడ్రాయి గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక హెూమాన్ని వేద పండితులు రాఘవేంద్ర శర్మ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హెూమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం అందరికీ అన్నప్రసాదం అందించారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా సకుటుంబంగా పాల్గొని, కలసికట్టుగా నిర్వహించడం తమ సంప్రదాయంగా కొనసాగుతున్నదని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిలి శ్రీరాములు, శ్రీనివాసరావు, మురళి, కటకం సంజీవరావు, కమటం రంగారావు, జంగిలి నర్సింగారావు, అంబరగొండ రాజేష్, శివ చరణ్, పవన్, అఖిల్, అజయ్, రుత్విక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పట్టణంలో మెడికల్ నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. రాష్ట్ర మంత్రులు.





మీ వార్త న్యూస్ సెప్టెంబర్ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ పట్టణంలోని మెడికల్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో 186 కోట్ల వ్యయంతో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజ్, 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్, బాలికలు,బారుల, హాస్టల్ ప్రారంభించి, మూడవ సంవత్సరం చదువుతున్న దమయంతి, స్వాతి, ప్రకాష్ పాండే, మైదేహి వర్మ, అనీషా, యతేశం, తదితర వైద్య విద్యార్థిని,విద్యార్థులతో స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదివాసి ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు (16) ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలు నిర్మించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించడం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతుందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నర్సింగ్ కాలేజీల ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ఇతర దేశాల భాషలపై నైపుణ్యత కల్పించడం కోసం వినూత్న కార్యక్రమం చేపడుతుందన్నారు. తద్వారా ఆర్థికంగా స్థిరపడతారని అన్నారు, ఎన్సిడి నీ నియంత్రించాలని అందుకు వైద్యశాఖ కృషి చేయాలన్నారు, అవయవాల మార్పిడి ద్వారా ఈస్టర్న్ తెలంగాణ హబ్ గా మారాలని సూచించారు. వైద్య రంగంలో నూతన టెక్నాలజీ వినియోగించి ముందుకు సాగాలన్నారు. జిల్లా కేంద్రంలో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్యంకు కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా క్షేత్రస్థాయిలో ఆసుపత్రులు విద్యాసంస్థలు అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమంపై ముందుకు సాగుతుందని, జిల్లాకు (18) టన్నుల యూరియా రావడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి మరింత యూరియా కోటాను సాధించడం కోసం మంత్రివర్గం ఢిల్లీకి వెళ్లనుందని ఆయన చెప్పారు, వైద్య ఆరోగ్య శాఖ బలోపేతానికి పదోన్నతులు కల్పించి అవసరం ఉన్న మౌలిక వసతులను ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అటవీ,దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం బాగుగా ఉంటేనే ఏదైనా చేయగలమని అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని వైద్యశాఖ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కాబట్టి పూర్తిస్థాయిలో అధిక నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగానే వైద్య,నర్సింగ్ కళాశాలు నిర్మించి మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందని అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గూడూరును అపరేట్ చేయాలని, నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జేఎన్టీయూ, జూనియర్ కాలేజీలు, పాఠశాలలు, స్టేడియం, మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముఖ్యమంత్రి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా అభివృద్ధికి వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ, అటవీ దేవదాయ శాఖ మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఎంఈ డాక్టర్ కె. నరేంద్ర కుమార్, ఎన్ఎంసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ విమల తమస్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, ప్రభుత్వ హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలి. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.




మీ వార్త న్యూస్ 02 సెప్టెంబర్ : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం అందించాలి. జిల్లా కలెక్టర్ టి.ఎస్. చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరూరు పి. హెచ్. సి. ఆకస్మిక తనిఖీ చేసిన . జిల్లా కలెక్టర్ టి.ఎస్. పర్యటన. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వాజేడు మండలం టేకుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఇందిరమ్మ బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. మంజూరు అయినంత వరకు ఇండ్ల పనులు జరుగుతున్నాయ, ఏఏ దశలో ఉన్నాయని, పనులు జరిగినంత వరకు ఫోటో కాప్చర్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు కూడా ఇండ్లు పనులు వేగంగా పూర్తి చేయాలని, ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇల్లు రానివారు అధైర్య పడద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి దశల వారిగా ఇండ్లను మంజూరు చేయబడునని అన్నారు. అనంతరం చంద్రు పట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వంట గదిని మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి స్కూళ్లో మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. కట్టెల పొయ్యి మీద వంట చేయవద్దని గ్యాస్ పొయ్యి నీ వినియోగించాలని మధ్యాహ్నం భోజనం కార్మికులకు సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలను తదితర సామాగ్రిని పంపిణీ చేసిన నేపథ్యంలో వాటిని సక్రమంగా వినియోగించుకొని పరిశుభ్రంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

అనంతరం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఏ ఒక్క వైద్య ఉద్యోగి నిర్లక్ష్యం వహించకూడదని లేనియెడల వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. జిల్లా స్థాయిలో తయారుచేసిన ప్రణాళికల షెడ్యూల్ను , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సూపర్వైజర్స్ ప్రణాళికల ప్రకారము కార్యక్రమాల అమలు ఏ విధంగా జరుగుతుందని నిరంతరం పర్యవేక్షించాలని, ఆశా కార్యకర్తలు ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన కావించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వారికి మందు బిల్లులను ఇచ్చి, రెండు రోజులైనా కూడా జ్వరము తగ్గకుండాట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర మందులతో పాటు ఇతర ఔషధాలను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ మందుల గదిని ఇన్ పేషెంట్ వార్డులను రూములను సందర్శించి రిజిస్టర్ లను రికార్డులను తనిఖీ చేశారు. పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక్క వైద్యులనీతో వైద్య సేవలు అందించడంలో ఒత్తిడిని తగ్గించడానికి, ఒక మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ను ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి ఓ శ్రీకాంత్, ఎం ఈ ఓ వెంకటేశ్వర్లు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాహీల్, ఆర్ ఐ కుమార స్వామి, పి ఆర్ ఏ ఈ ప్రభాకర్, ఆరోగ్య విస్తరణ అధికారి వేణుగోపాల కృష్ణ , ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రంలో పోరాటం అసువులు బాసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు

- భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్

పరకాలలో అమరవీరుల మైదానం అమరధామం లొ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి పరకాల నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల వలన1947 ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం సిద్ధించింది అన్నారు .కానీ దేశంలోని 560 సంస్థానాలు భారతదేశంలో విలీనంకాగా తెలంగాణ ప్రాంతానికి చెందిన నిజాం నవాబు నేను స్వతంత్ర దేశంగానే ఉంటాను కానీ భారతదేశంలో విలీనం కాను అని తన నిజాం రజాకాలతో ఈ ప్రాంత ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేసి నాడు. రజాకర్ల ఆగడాలను భరించని ఈ ప్రాంత ప్రజలు వివిధ గ్రామాల నుండి రంగాపురం, లక్ష్మీపురం ,నాగారం దమన్నపేట ,గ్రామాల నుండి వందలాది మంది యువకులు జాతీయ జెండా చేత. బూని వందేమాతరం వందేమాతరం అని నినాదిస్తూ పరకాల అమరవీరుల మైదానం చాపల బండ కాడికి వస్తున్న సమాచారాన్ని గ్రహించిన రజాకార్లు మూకుదుమడిగా ప్రజలపై తుపాకులతో కాల్పులు జరిపినారు. అట్టి కాల్పులలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు .రంగాపురం గ్రామంలో గ్రామస్తులను చింతచెట్టు కట్టి కాల్చివేసిన నారు ఆనాటి సంఘటనలు కన్నులకు కట్టినట్లుగా అప్పటి హెూం శాఖ సహాయ మంత్రి సిహెచ్ విద్యాసాగర్ రావు తన తల్లి చెన్నమనేని చంద్రమ్మ ట్రస్ట్ ద్వారా అమరధామం నిర్మించినారు. నాటి చరిత్ర అందించడానికి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని ప్రేమేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, నాయకులు రూరల్ మండల అధ్యక్షులు, కాసగాని రాజ్ కుమార్ బెజ్జంకి పూర్ణ చారి,దగ్గు విజేందర్ రావు, ఎర్రం రామన్న, మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్ కుమార్, మార్త బిక్షపతి, నాగేల్లి రంజిత్, మారేడుగొండ భాస్కర్ చారి, వెనిశెట్టి శారద, పల్లెబోయిన రామన్న, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్, పిట్ట కిషోర్, సారంగా నరేష్, ఉడుత చిరంజీవి, కాగితపు చంద్రమోహన్, దుబాసి కృష్ణ ప్రసాద్,ఆకుల రాంబాబు, కానుగుల గోపీనాథ్, కోడెల లింగమూర్తి, కక్కు రాజు, పల్లెబోయిన భద్రయ్య, ఏకు కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## అవోపా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారిచే

మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల మండల స్థాయిలో ఎస్ ఎస్ సి ఇంటర్ డిగ్రీ వివిధ కేటగిరీలలో అత్యధిక మార్కులు పొందినటువంటి 15 మంది విద్యార్థులకు మరియు మండలంలోని ఐఐటి సాధించిన విద్యార్థికి గోల్డ్ మెడల్స్ బహుకరించి సత్కరించినారు మరియు పరకాల మండలంలోని ఆర్యవైశ్య 15 మంది విద్యార్థులకు స్కాలర్షిప్లను మంజూరు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి అవోపా అధ్యక్షుడు ఎల్లంకి బిక్షపతి అధ్యక్షుడు డాక్టర్ నాగ బండి విద్యాసాగర్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకన్న మరియు అవోపా సభ్యులు మరియు ఆర్యవైశ్య యువజన సంఘం విద్యార్థులు తల్లిదండ్రులు పుర ప్రముఖులు వైశ్యులు పాల్గొన్నారు

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం

– సందర్భంగా నివాళులర్పిస్తున్న పరకాల బిట్స్ విద్యార్థులతో ప్రిన్సిపాల్ పిండి యుగేందర్

మీ వార్త పరకాల ప్రతినిధి



స్థానిక పరకాల పట్టణంలోని బిట్స్ పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపల్ పిండి యుగంధర్ అమరవీరుల మైదానంలో గల అమరధామం దగ్గరికి విద్యార్థులను తీసుకెళ్లి అక్కడ చరిత్రను వర్ణించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం బానిసత్వ విముక్తి కోసం సాగిన స్వేచ్ఛ స్వతంత్ర పోరాటంలో పరకాల లో జరిగిన సంఘటనను ఆయన వివరించారు మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థల ప్రజలకు నిజాం చెర నుండి విముక్తి లభించలేదని దీనితో అన్ని వర్గాల ప్రజలు అగ్రావేశాలతో ఉద్యమానికి నడుంబిగించారని అందులో భాగంగా నిజాంకు వ్యతిరేకంగా పోరాటాల పురిటి గడ్డెన పరకాలలో వేలమంది ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపు చేపట్టారని దీనిని జీర్ణించుకోలేని నిజాం పోలీసులు ప్రజలపై కాల్పులు జరిపి చాలామందిని కాల్చి చంపారని అది జరిగి నేటికీ 78 ఏళ్ల పూర్తయిందని త్యాగాలకు గుర్తుగా మన పరకాలలో ఈ అమరవీరుల మైదాన ప్రాంతంలో అమరధామం ఏర్పాటు చేశారని విద్యార్థులకు వివరంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో వినాయక నవరాత్రుల సందడి.

– పూజలలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి.

మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల పట్టణంలోని 15వ వార్డులో వినాయక నవరాత్రుల సందడి కొనసాగుతోంది. మంగళవారం వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి హిందూ వాహిని సీపీఐ గల్లి, రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజానన మండపాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం రజకవాడలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో కూడా భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ వార్డు ప్రజలు ఆరోగ్య సౌఖ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు, అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## బొజ్జ గణపయ్య నిమజ్జన వేడుకలు



కుంటాల మండలం మీ వార్త ప్రతినిధి సెప్టెంబర్ 02

కుంటాల మండల కేంద్రంలోని అందకూర్ గ్రామంలో. గ్రామ అభివృద్ధి కమిటీ తరఫున ప్రతిష్టాపించిన గణనాథుని నిమజ్జనం వేడుకలో భాగంగా బొజ్జ గణపయ్య లడ్డును విడీసి సభ్యులు వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన ముద్దం సాయి లడ్డూను కైవసం చేసుకున్నారు వీడిసి సభ్యులు ఆ కుటుంబ సభ్యులకు సన్మానించి ప్రసాదన్ని అందజెశారు ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు శ్రీనివాసరావు, కన్నం ముత్యం, బొండ రవి, మాజీ సర్పంచ్ దాసరి కిషన్, ముద్దం నవీన్, సమ్మెట శ్రీకాంత్, మహిళలు చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విజయ గణపతి మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ఉమ్మడి ఆదిలాబాద్ (మీ వార్త జిల్లా ప్రతినిధి)శ్రీరాంపూర్,సెప్టెంబర్ 2



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని విజయ గణపతి గణేష్ మండలి ఆధ్వర్యంలో నీలం సురేందర్ మౌనిక, నీలం సంతోష్ సుప్రియ నీలం బాలయ్య ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం జరుపబడింది,భక్తులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొని స్వామి వారినీ వేడుకోవడం జరిగింది.. అనంతరం వివిధ కుటుంబ సభ్యులు, భక్తులు ప్రసాదం స్వీకరించి విఘ్నేశ్వరుని ఆశీషులు ఎల్లపుడు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో విజయ గణపతి గణేష్ మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

– భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, చిట్యాల మండలాల్లో ...

మీ వార్త పరకాల ప్రతినిధి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. రేగొండ మండలంలోని కనిపర్తి గ్రామంలో గజ్జి ఐలయ్య, చిలుపాక సారమ్మ మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో కటిక మధుకు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు గాయం కాగా, వారిని పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల మేరుగు బావనబుషి, జాలిగపు సమ్మయ్య, ఓరుగంటి రవి, చిట్యాల మండల కేంద్రంలో బుర్ర రాజయ్య గౌడ్, పిట్టల ఆజయ్య మృతి చెందగా, వారి వారి ఇళ్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి వెళ్ళి పరామర్శించారు. చిట్యాలలో రాజయ్య గౌడ్ అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహానికి పూల మాల వేశారు. ఆర్ బి న్యూస్ మండల రిపోర్టర్ రవితేజ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆరేపల్లి మల్లయ్య గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని కూడా పరామర్శించారు. అనంతరం నైన్ పాక గ్రామంలో ఇటీవల చనిపోయిన కట్టేకోల్ల లక్ష్మి, గొడుగు



అయిలుమల్లు, రాయరాకుల సమ్మక్క ల చిత్రపటాల వద్ద ఎమ్మెల్యే పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే ధైర్యంగా చెప్పారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్యపడొద్దని ఎమ్మెల్యే సూచించారు.

# డాక్టర్ వైయస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

– పరకాల పట్టణ కేంద్రంలో ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు

– ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప మహనేత,

– రైతు బాంధవుడు డాక్టర్ వైఎస్ఆర్

– ఏంఏసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

మీ వార్త పరకాల ప్రతినిధి:

పరకాల పట్టణంలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని పరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. ముఖ్య అతిథులుగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండలం అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు...ఈ సందర్భంగా మాట్లాడుతు రాజశేఖర్ రెడ్డి మరణించిన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారు...ఆనాడు పాదయాత్ర చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు.వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా లక్షలాది మంది కి ఊపిరి పోసిన మహానుబావుడని కొనియాడారు. జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్ళు, ఉచిత కరెంటు,పేద విద్యార్థుల కోసం పీజు రీయింబర్స్ మెంట్, 108, 104 ఆరోగ్యశ్రీ పెన్షన్స్ 2/ రూపాయలకే కిలో బియ్యం లాంటి పథకాలు అమలు చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారిదే అన్నారు.అంతే కాక రైతులకు రుణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందం నింపిన రాజశేఖర్ రెడ్డి ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని చెప్పారు.ఆయన చూపిన బాటలోనే అందరం నడవాలని అన్నారు..... ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గౌనాద్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, ఏంఏసి డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, మాజీ ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్



లక్కం వసంత,కాంగ్రెస్ నాయకులు దావు పరమేశ్వర్, బొచ్చు మోహన్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ ,బొచ్చు జెమిని, మడికొండ సంపత్, మడికొండ చెంగల్ రావు, బొచ్చు బాబు, దుప్పటి సదయ్య,,బొచ్చు రవి, బొచ్చు మహేందర్,ఎండి హాజీ,బొచ్చు శ్రీధర్ , బొచ్చు కొమురయ్య, ఏకు రవికుమార్ ,ఏకు సుధీర్ బాబు కొయ్యాడ రాజేష్, గోవింద సురేష్, రాజిరెడ్డి, బొచ్చు సంపత్, ఒంట్టేరు సదానందం, జూపాక కిషన్, మంద సురేష్ ,బొచ్చు దశకోటి, ఎండి రఫీక్ బొచ్చు ముచర్ల సంపత్, బొచ్చు కరుణాకర్ ,పెద్ద ఎత్తున వైఎస్ఆర్ అభిమానులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి.

వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ

మీ వార్త న్యూస్02 సెప్టెంబర్ :వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్- సెప్టెంబర్, 13వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వరంగల్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సదనం బిల్డింగ్ లో రెండు వేర్వేరు సమావేశాలను నిర్వహించడం జరిగింది. మొదటగా వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఆ తర్వాత వరంగల్ జిల్లా వివిధ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు మాట్లాడుతూ " సెప్టెంబర్ 13, శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను




మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్,



బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి తేదీ:01.09.2025 నుండి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్-న్యాయమూర్తి నారాయణ బాబు, న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయికుమార్, వరంగల్ జిల్లా న్యాయమూర్తులు, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస సుధీర్, బ్యాంకు, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్ అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వర్ధంతి

ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్

బోనకల్ సెప్టెంబర్ 02 మీ వార్త ప్రతినిధి నాగరాజు గౌడ్:-





బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో మండల సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, గణపారపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులకు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకుల చేతుల మీదుగా పండ్లు పులిహోర పంచడం జరిగింది.ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఆరోగ్యశ్రీ, వృద్ధులకు ఆసరా పింఛన్, రేషన్ కార్డు,108 అంబులెన్స్, రైతు పంటల రుణమాఫీ వంటి మరువలేని పథకాలను అమలు చేసి ప్రతి పేద ఇంటికి చేరాలా చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మరణించారు కానీ ప్రతి పేదవాడి గుండెల్లో ఆ మహానేత జీవించే ఉన్నారని,ఈ సందర్భంగా అందరికీ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల,గ్రామ నాయకులు మరియు వివిధ హోదాలో ఉన్న ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించలేని

# సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి.





**రైతులు నాట్లు వేసుకొని గత నెల15 రోజులుగా పొలాలకు యూరియా వేసుకుందామని యూరియా బస్తాల కోసం సొసైటీ కార్యాలయాల వద్దకు వెళితే యూరియా ఉండటం లేదు. సొసైటీ కార్యాలయం వద్ద గత నెల రోజులుగా వందలాది మంది రైతులు యూరియా కోసం ప్రతిరోజు పడిగాపులు కాస్తున్న యూరియా దొరకడం లేదు. ఈ పరిస్థితిని చూసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కోసం ఎంతకైనా తెగిస్తమని తేల్చి చెప్పారు**

మీ వార్త ప్రతినిధి కుంటాల సెప్టెంబర్ 02

ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ మాట్లాడుతూ గతంలో 2014 నుండి 2023 వరకు తెలంగాణను పరిపాలించినటువంటి కేసీఆర్ రైతులకు ఏనాడు కూడా యూరియా కొరత లేకుండా చూశారని, కేసీఆర్ ముందు చూపుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఏప్రిల్, మే నెలలో యూరియా కేటాయింపులు చేసే సమయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని ఢిల్లీకి పంపించి మన రాష్ట్రానికి కేటాయించే యూరియానే కాకుండా ఇతర రాష్ట్రాలకు కేటాయించే యూరియాను తీసుకొనటువంటి రాష్ట్రాలకు సంబంధించిన కోటాను కూడా మన రాష్ట్రానికి తెప్పించడం వలన గత పది సంవత్సరాలు యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా అందించడం కెసిఆర్ కే సాధ్యపడినదని, కానీ 2023 లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ముందు చూపు లేకపోవడం తను ఎక్కడ సీఎం పీఠం నుండి లేస్తే ఆ పీఠం కోసం కాచుకున్న మంత్రులు ఎక్కడ లాక్కుంటారోననే భయంతో రాష్ట్ర పరిపాలన, రైతులను గాలికి వదిలివేసి తన పీఠం కాపాడుకోవడానికి ఢిల్లీకి ప్రదక్షిణలు చేస్తూ రైతులకు సరిపడా యూరియాను అందించడం లేదని, గతంలో 2004 నుండి 2014 వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులు అరిగోసపడ్డారని, ఆ కాలంలో యూరియా కోసం రైతులు సొసైటీ కార్యాలయాల వద్ద బారులు తీరి, చెప్పులు లైన్లో పెట్టి రోజుల తరబడి ఎదురు చూసేవారని, యూరియా అడిగిన రైతులపై కాల్పులు జరిపి జైల్లో పెట్టారని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో సుఖంగా ఉన్నటువంటి రైతులను మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని, తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు సరిపడా ఏరియా తీసుకువచ్చి సరఫరా చేయాలని, లేని పక్షంలో సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని, రైతులకు యూరియా సరఫరా చేయకుండా వారిని ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయాలు, అగ్రికల్చర్ అధికారుల కార్యాలయాలు ముట్టడించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కుంటాల మండలం బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పడకంటి దత్తాద్రి, బాసర మండల కన్వీనర్ కోర్వ శ్యామ్. కుబీర్ మండల కన్వీనర్ ఎన్నెలా అనిల్, అంబకంటి మాజీ సర్పంచ్ రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్లపై విధించిన 50% సీలింగ్ ను

# ఎత్తివేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు...

### - తన్నీరు రాంబాబు

(మీ వార్త సెప్టెంబర్02తుంగతుర్తి ప్రతినిధి)

బీసీ రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణంలోని మంగళవారం నాడు స్థానిక పూలే- అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబాపూలే- అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రభుత్వానికి బీసీ కులాలు ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా కుల గణన, తో పాటు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తమే కాకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వాలను కదిలించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల దేశంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కల్లో కులగణన చేస్తామని ప్రకటించడం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగనణ చేసి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించే బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టే విధంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు కృషిచేసినాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించినటువంటి బిల్లును గవర్నర్ ఆమోదం తెలియజేసి బీసీ సమాజానికి న్యాయం చేస్తారని వారిపై విశ్వాసం ఉందని అన్నారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా బీసీలు వివిధ రంగాలలో అవకాశాలు లేకపోవడం వల్ల ఓట్లకే పరిమితం కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ ఈ రిజర్వేషన్లను ఆమోదం తెలిపితే బీసీ లోని అన్ని కులాలు అన్ని రంగాలలో అవకాశాలు పొందే విధంగా ఉంటారని అన్నారు. ఈ బిల్లు కు సహకరించినటువంటి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు వారు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బిల్లులను ఎవరైనా రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుకెళ్లిన, వ్యతిరేకించిన, వారు బీసీ ద్రోహులుగా చూడబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం, తుమ్మ చంద్రమౌళి, కడెం లింగయ్య



ఎల్లెంల యాదగిరి, చేను శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, పులిమామిడి సోమయ్య, పులిమామిడి బిక్షం, ఈశ్వర చారి, చింతకింది సోమనారాయణ, గూడూరు వెంకన్న, ముద్దంగుల యాదగిరి, సుంకరి కిరణ్, పులిమాటి వెంకన్న, వంగరి సోమకృష్ణ, రూపాని వెంకన్న, పోదిల కృష్ణ, ముద్దంగుల రాజు, రాపని రమేష్, సంపంగి పరశురామ్, ముద్దంగుల రాములు, వంగరి కిషన్, వెంగలి మధు, మద్దూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రంపల్లి అమరవీరులకు నివాళులు

# - విమోచన దినోత్సవ సభలో బీజేపీ నేతల ప్రసంగం

మీ వార్త సెప్టెంబర్ 2 నల్గొండ జిల్లా ప్రతినిధి

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా నల్గొండ జిల్లా గుండ్రంపల్లి గ్రామంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన 300 మందికి పైగా అమరవీరులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గారు, మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో డాక్టర్ నర్సయ్య గౌడ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం, యువత వీరోచిత పోరాటం చేసింది. కాసిం రిజ్వీ రజాకార్ సైన్యం గుండ్రంపల్లి, వీరభైరానపల్లి, పర్కల, గొరాట వంటి గ్రామాలపై దాడి చేసి వందలాది అమాయకులను ఊచకోత కోసింది. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద మరణకాండలలో గుండ్రంపల్లి ఒకటిగా నిలిచింది” అని తెలిపారు. వీరభైరానపల్లి ఘటనలో 200 మంది, గుండ్రంపల్లిలో 350 మందికి పైగా, పర్కలలో 22 మంది (150 మంది గాయాలు), గొరాట గ్రామంలో 200 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తు చేశారు.




అలాగే రజాకార్ల నేత ఖాసీం రిజ్వీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక విమానంలో పాకిస్తాన్‌కు పంపడం చరిత్రలో మరక అని వ్యాఖ్యానించారు. “సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభభాయ్ పటేల్ జోక్యంతో తెలంగాణ విముక్తి సాధ్యమైంది. అదే రోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం కూడా ఉండటం యాదృచ్ఛికం” అని అన్నారు. నల్గొండ జిల్లా రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రబిందువుగా నిలిచిందని గుర్తు చేస్తూ, “ఈ ప్రాంతంలోని పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా గుండ్రంపల్లిలో జాతీయ స్థాయిలో అమర వీరుల స్ఫూర్తి చిహ్నం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అలాగే సెప్టెంబర్ 17ను అధికారికంగా ‘తెలంగాణ విమోచన దినోత్సవం’గా జరపాలి” అని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత అమర వీరులు ప్రాణత్యాగం చేసిన ఈ నాలుగు ప్రాంతాల్లో అధికారికంగా స్మారక స్థూపాలు నిర్మించి, రాష్ట్ర స్థాయిలో విమోచన దినోత్సవాన్ని జరిపే కట్టుబాటు ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# నేడు నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి రిలే నిరాహార దీక్షలు

మీ వార్త సెప్టెంబర్ 2 కల్వకుర్తి ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో బిజెపి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఒక ప్రకటనలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు 60 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడాన్ని నిరసిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు బిజెపి కార్యకర్తలు నాయకులు ఒకరోజు నిరాహార దీక్షలు చేపడుతున్నామని బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు, వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం.

మీ వార్త పరకాల ప్రతినిధి



పరకాల పట్టణంలోని శక్తి స్తల్ వద్ద వినాయక నవరాత్రుల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు వేముల సదారాణి ఆంజనేయులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, పరకాల నియోజకవర్గ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి వినాయకుడి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత వైభవోపేతంగా మార్చారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి




మొగుళ్లపల్లి సెప్టెంబర్2(మీ వార్త న్యూస్):

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం విజయపాల్ రెడ్డి,ఎన్సిసి అధికారి జి రాజయ్య అన్నారు. తెలంగాణ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో మామునూరులో నిర్వహించిన వాలీబాల్,ట్యాగ్ ఆఫ్ వార్ క్రీడలు నిర్వహించగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 12 మంది ఎన్సీసీ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ పథకాలు సాధించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో పాఠశాల ఎన్సిసి విద్యార్థులు క్రీడల్లో రాణించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్స్ పథకాలను సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యశ్రీ,ఏ వి ఎల్ కళ్యాణి, అనిల్ కుమార్, కుమారస్వామి ప్రవీణ్ రాజు లలిత విజయభాస్కర్ శ్రీకాళ పాల్గొన్నారు.

## సర్వారంలోఘనంగా ఏడవ రోజు అన్నప్రసాద మహోత్సవం వేడుకలు





హుజూర్ నగర్ సెప్టెంబర్ 2 మీ వార్త న్యూస్

గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో రామాలయం దేవాలయం ఎదురుగా గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడవ రోజువేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ వేద మంత్రాలు గణేష్ ఆశీస్సులు ఉండాలని పూజలు చేశారు కర్నె సైదిరెడ్డి భారతమ్మ దంపతులు అనంతరం గణేష్ కమిటీ సభ్యులుభక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు
ల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో సంక్షేమ సంఘం ఎన్నికలు సెప్టెంబర్ 14న

- కాలనీవాసులు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు
- ఎన్నికల విధివిధానాలు స్థానిక కార్పొరేటర్‌కు నివేదన
- శాంతియుత వాతావరణం కోసం పోలీసుల సహకారం కోరిన కమిటీ



కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 02(మీ వార్త ):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126వ డివిజన్ రాజీవ్ గృహకల్ప సముదాయంలో సంక్షేమ సంఘం ఎన్నికలు సెప్టెంబర్ 14న నిర్వహించనున్నారు. ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు కాలనీవాసులు స్టీరింగ్ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం స్టీరింగ్ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ను కలిసి, ఎన్నికలకు సంబంధించిన విధివిధానాలు, నియమ నిబంధనలు, షరతుల గురించి వివరించారు. అనంతరం వారు జగద్గిరిగుట్ట సీఐ ను కలుసుకుని, ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీసుల సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు చింతకుంట్ల అనిల్, జి.కోటేశ్వరరావు, బి. మహేష్ చారి, కె. ప్రకాష్, వెన్ను చిన్మయి, మొగిలి అనిత రెడ్డి, పట్లోళ్ల మాధవి, ఎండి. మునిరా బేగం, నరసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ లలో చెత్త తొలగింపు చేపట్టాలి: బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

- 7,41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి తనిఖీలు...
- డ్రైన్ లలో చెత్త తొలగింపు ప్రక్రియ చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.



మీ వార్త న్యూస్ 02 సెప్టెంబర్ : వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



మంగళ వారం బల్దియా పరిధి లోని 41,42 డివిజన్ లలో క్షేత్ర స్థాయి శానిటేషన్ తనిఖీల తో పాటు 7 వ డివిజన్ లో డ్రైన్ లు నాలా ల స్థితి గతులను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ...నాగమయ్య గుడి ప్రాంతంలో పార్క్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి లో అధికారులు సానిటేషన్ తనిఖీలు రెగ్యులర్ గా చేపట్టాలని సమాచారం ఇవ్వకుండా గైర్హాజరు ఐన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవి కుమార్ డి ఈ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపురం చౌరస్తాలో ఘనంగా వైయస్ఆర్ విగ్రహావిష్కరణ

- వైయస్ఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం
- మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం
- వైయస్ఆర్ సంక్షేమ పథకాలు శాశ్వతం: ముఖ్య అతిథుల వ్యాఖ్యలు
- స్థానిక ప్రజల కల నెరవేరిన స్మరణీయ వేడుక



కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 02(మీ వార్త ):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని మహదేవపురం చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.వైయస్ఆర్ సేవా సమితి కమిటీ ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మాజీ మంత్రి సాకే శైలజా నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, కాటసాని రామిరెడ్డి, బిక్షపతి యాదవ్, ఎమ్మెల్సీలు కార్మురి వెంకట్ రెడ్డి, శివరాం రెడ్డి, పోచం సుబ్బారెడ్డి, ఏపీ వైయస్ ఆర్ సీపీ అధికార ప్రతినిధి అరె శ్యామల ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు దగ్గరగా ఉండి అభివృద్ధి పథకాలను అందించిన మహానేత. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయి. ఈ విగ్రహావిష్కరణ ప్రజల అభిమానానికి నిదర్శనం” అని అన్నారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ, “మహదేవపురం చౌరస్తా ప్రాంగణంలో వైయస్ విగ్రహం ఏర్పాటు చేయడం స్థానిక ప్రజల దీర్ఘకాలిక కోరిక. నేడు ఆ కల నెరవేరింది” అని ఆనందం వ్యక్తం చేశారు. విగ్రహావిష్కరణలో పాల్గొన్న వారు: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రవికుమార్ యాదవ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, సాక్షి ఫైనాన్స్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, విగ్రహ దాత పి రామచంద్ర రెడ్డి, మహదేవపురం కాలనీ అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రసాద్, జగదీశ్వర్ రెడ్డి, సాతాల గోపాల్, మల్లు సురేంద్ర రెడ్డి, ప్రవీణ్ కుమార్, వెంకటస్వామి రెడ్డి, నాయకులు రాంభూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

మీ వార్త సెప్టెంబర్ 2 మెట్ పల్లి ప్రతినిధి



మెట్ పల్లి పట్టణం లో శుక్రవారం రోజున జరిగే వినాయక నిమజ్జనానికి పరిసరాలను, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు చేశారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మెట్ పల్లి డిఎస్పి రాములు మున్సిపల్ కమిషనర్ మోహన్ పోలీసు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# అందరికీ ఇచ్చారు అధికారం బీజేపీకి ఇవ్వండి అవకాశం

## - నినాదంతో ఎన్నికల్లో కి వెళ్లాలని నిర్ణయం







మీ వార్త సెప్టెంబర్ 02 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

తెలంగాణ బీజేపీ రాష్ట్ర రథసారధి ఎన్.రామచంద్రరావు నేడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి వస్తున్నారని కరీంనగర్ జిల్లా శాఖ వర్గాలు తెలిపాయి తెలంగాణ బీజేపీ రాష్ట్ర పదవీ పగ్గాలు చేపట్టాక తొలిసారి రామచంద్రరావు కరీంనగర్ కు విచ్చేస్తుండటంతో భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు సమాయత్తమయ్యారు. ఈ మేరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. నేడు ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 10.30 గంటలకు కరీంనగర్ సమీపంలోని గుండ్లపల్లి టోల్ గేట్ వద్దకు చేరుకుంటారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులతో కలిసి గుండ్లపల్లి వద్దకు తరలివచ్చి రామచంద్రరావుకు ఘన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుండి కార్యకర్తలతో కలిసి రామచంద్రరావు, బండి సంజయ్ కరీంనగర్ కు చేరుకుంటారు. మార్గమధ్యలో అలుగునూరు చౌరస్తా సహా పలు చోట్ల రామచంద్రరావుకు కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలుకనున్నారు మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మి గార్డెన్ లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్ష కార్యదర్శులు, ఆ పైస్థాయి నాయకులతో నిర్వహించే సమావేశానికి రామచంద్రరావు హాజరవుతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహం తోపాటు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా రామచంద్రరావు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు రామచంద్రరావు నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను సాధించి కరీంనగర్, సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకునే దిశగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. అందులో భాగంగా ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. మండలాధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి లోకల్ బాడీ ఎన్నికల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే అది కేంద్ర నిధులతోనే అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలకు జరిగిన అన్యాయంతోపాటు 20 నెలల కాంగ్రెస పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల కాని విషయాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక కేంద్ర నిధులు ఉన్నాయని, కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు దారి మళ్లించి పంచాయతీ సిబ్బంది జీత భత్యాలకు చెల్లిస్తున్న విషయాన్ని కూడా ప్రజలకు వివరించాలని కోరారు.

మరోవైపు కరీంనగర్ నియోజకవర్గ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సానుకూల వాతావరణం నెలకొనడం, బీఆర్ఎస్ పూర్తిగా బలహీనపడటం, కాంగ్రెస్ కు బలమైన నాయకత్వం లేకపోవడం వంటి అంశాలు ఈసారి బీజేపీకి కలిసి వస్తుందని కమలనాథులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఒక దఫా సర్వే నిర్వహించిన బీజేపీ బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు సిద్ధమైంది. గతంలో ఎన్నడూ లేనంతగా బీజేపీకి సానుకూల పవనాలు వీస్తుండటంతో ఈసారి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీజేపీ నాయకులు పోటీలు పడుతున్నారు. ఒక్కో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానానికి పదుల సంఖ్యలో బీజేపీ నాయకులు పోటీ పడుతుండటంతో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఇప్పటికే బండి సంజయ్ ప్రకటించారు. అందులో భాగంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లు తేలిన వెంటనే మరో దఫా సర్వే నిర్వహించి అభ్యర్థులను బరిలో దింపనుంది. అభివృద్ధి, నిధుల సాధనే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంస్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలు, కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక బీజేపీ నాయకత్వం నిర్ణయించింది. బండి సంజయ్ ఎంపీ అయ్యాక కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేశారని స్థానిక ఎన్నికల్లో గ్రామాల వారీగా చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఇవ్వకుండా మాజీ సర్పంచులను అరిగోస పెట్టిన విషయాన్ని, చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న అంశాన్ని కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. దీంతో పాటు ప్రతి గ్రామంలో జరుగుతున్న పనులను వివరిస్తూ ఆయా పనులకు సంబంధించిన నిధులన్నీ కేంద్రానివే అనే విషయాన్ని గణాంకాలతోసహా ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధమయ్యాయి. దీంతో పాటు కరీంనగర్ పార్లమెంట్ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, శిశు మందిర్ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఉచితంగా 20 వేల సైకిళ్లను పంపిణీ చేసిన విషయాన్ని విస్తృతంగా జనంలోకి తీసుకెళ్లనున్నాయి. బండి సంజయ్ ప్రత్యేక చొరవతో శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హెూదా, ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హెూదా, కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు, దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులు పూర్తై అతి త్వరలో ఆర్వోబీ ప్రారంభం కానుండటం, కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా రూ.156 కోట్లను విడుదల చేయడం వంటి అంశాలను కూడా ప్రజలకు వివరించనున్నారు.

దీంతోపాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణం సహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా బండి సంజయ్ ప్రత్యేకంగా నిధులిచ్చారు. ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చారు. అట్లాగే సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) ద్వారా వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మించారు. వీటన్నింటిని సైతం ఇంటింటికీ తీసుకెళ్లడం తోపాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో “అందరికీ ఇచ్చారు అధికారం... బీజేపీకి ఇవ్వండి అవకాశం”అనే నినాదాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే లక్ష్యంగా స్థానిక బీజేపీ నాయకత్వం పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద్రరావు కరీంనగర్ రాక రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది.నిధులతోపాటు

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక బీజేపీ నాయకత్వం నిర్ణయించింది. బండి సంజయ్ ఎంపీ అయ్యాక కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గత ఆరేళ్లలో మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేశారని స్థానిక ఎన్నికల్లో గ్రామాల వారీగా చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు ఇవ్వకుండా మాజీ సర్పంచులను అరిగోస పెట్టిన విషయాన్ని, చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న అంశాన్ని కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. దీంతో పాటు ప%

## గోదావరి నీటిని ఆంధ్రాకు తరలిస్తున్నందుకు బిఆర్ఎస్ పార్టీ ధర్నా

మీ వార్త సెప్టెంబర్ 03 మేడిపల్లి ప్రతినిధి



వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ సారధ్యంలో మేడిపల్లి మండలం కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గోదావరి జలాలను బనకచర్ల ప్రాజెక్టు ద్వారా నీటిని తరలిస్తున్నందుకు నిరసనగా ధర్నా నిర్వహించారు . తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ పై అక్కసుతో పిసిగోష్ కమిషన్ (పిసిసి కమీషన్)తో కాళేశ్వరం ప్రాజెక్టుపై దురుద్దేశపరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించి అసెంబ్లీలో కెసిఆర్ పై తప్పుడు నిందలు వేసి కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి సిబిఐ ఎంక్వయిరీ కోరడాన్ని చంద్రబాబు సూచనలతో గోదావరి జలాలను బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రాకు తరలిస్తున్న కుట్రను నిరసిస్తూ ధర్నాను నిర్వహించారు . ఈ ధర్నా లో ఆర్గనైజర్ మకిలి దాసు, దేశవేని కృష్ణ, తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసి లు గ్రామ శాఖ అధ్యక్షులు మేడిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి, అజిత్ రావు,కాచర్ల సురేష్, నాంచారి రాజేందర్, ఈర్నాల సంపత్ కుమార్, అదే లక్షి రాజం, సిహెచ్ రవీందర్ రావు రాజేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సభ్యులు పూర్ణిమ ప్రభాకర్, డిసిసిబి డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కెర గంగాధర్, యూత్ నాయకులు వెంకటేష్, దురిశెట్టి లక్ష్మణ్ అజీమ్, హైమద్ సురేందర్ రావు, నారాయణ గౌడ్ మల్లేష్, అర్జున్, భూమయ్య, ఆదిరెడ్డి, లోక జలపతి రెడ్డి, డబ్బా బాబు గౌడ్, ప్రకాశ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ఎల్ఐసి 69వ వార్షికోత్సవం సందర్భంగా మెట్ పల్లి లో అవగాహన ర్యాలీ







మీ వార్త సెప్టెంబర్ 2 మెట్ పల్లి ప్రతినిధి

ఎల్ఐసి జీవిత బీమా సంస్థ 69 వ వార్షికోత్సవం సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లు, ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎల్ఐసి సంస్థ, పాలసీల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.వి.రామశర్మ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఎం బాల నర్సయ్య, ఏ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, అర్పిత, ఏజెంట్లు మర్రి భాస్కర్, ఏ పురుషోత్తం, వెంకటరత్నం తుకారాం, ధనుంజయ హకీమ్, సంక శంకరయ్య, దామోదర్, భరత్, ప్రదీప్, గంగాధర్, చిన్నయ్య, గణేష్, గంగ నర్సయ్య తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేత





మీ వార్త సెప్టెంబర్ 2 కల్వకుర్తి ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ముందుగా కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోర్డ్ తండాలో ఇటీవల మృతి చెందిన సభావత్ భీమ్లి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించగా మాజీ ఉప సర్పంచ్ శ్రీను నాయక్ 10500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం సలార్పూర్ గ్రామంలో మృతి చెందిన జంగయ్య కుటుంబాన్ని పరామర్శించి, జంగయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, జంగయ్య కుటుంబానికి ట్రస్టు ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు ఇటీవల మృతి చెందిన నెనావత్ లక్కీ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు మాజీ వార్డు సభ్యులు బాబా శ్రీను నాయకులు హరిచంద్ శ్రీను మున్యా బాలు పాండు తావు వెంకటయ్య చంద్రు బావోజి సేవ్య వెంకటేష్ శరత్ వినోద్ గణేష్ నరేష్ నాజం లక్యా రమేష్ సిలారి శ్రీధర్ గోబ్రు మున్యా చందు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనుల భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

ఉమ్మడి ఆదిలాబాద్ (మీ వార్త జిల్లా ప్రతినిధి)
చెన్నూర్, కోటపల్లి,సెప్టెంబర్ 2,





ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం సుందరశాల గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన నష్టపోయిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ....భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా గత 5 సంవత్సరాల నుండి రైతులు పంట నష్టపోతున్నారని, గత సంవత్సరం కూడా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో ప్రాజెక్టు లేని సమయంలో కూడా రైతులు సాధారణం కంటే 70 శాతం అధికంగా పంట దిగుబడి సాధించారని, ఇలాంటి సందర్భంలో ఈ సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సుమారు 200 ఎకరాల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో స్పష్టమైన నివేదికలు రూపొందించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దుగ్నేపల్లి గ్రామపంచాయతీలోని పెద్దగూడెం, నారాయణపూర్ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మారుమూల గ్రామాల వరకు అమలు చేస్తుందని తెలిపారు. గ్రామంలో నీటి అవసరాలను తీర్చేందుకు బోర్ వెల్ లు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కోటపల్లి మండలం అన్నారం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలతో పాటు ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు చెన్నూర్ పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో కొలువుదీరిన గణనాథుడికి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

(మీ వార్త సెప్టెంబర్02తుంగతుర్తి ప్రతినిధి)



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామే ల్ సూచించారు ,మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు వచ్చే నెలలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక సంఖ్యలో గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాపతినిధులు అందరూ సమన్వయంతో పనిచేసే తుంగతుర్తి గడ్డమీద మూడు రంగుల జెండాను ఎగరవేయాలని ఆయన కోరారు గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రాతినిధ్యం వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి కేవలం సొంత స్వలాభం కోసం ఇసుక దందా భూమాపియా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని అని చెప్పారు వారు చేసిన పనులే వారిని ప్రజలు ఎన్నికల్లో బొంద పెట్టారని అని చెప్పారు తాను శాసనసభ్యుగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గం లో ప్రశాంతతతో పాటు సుమారు వందలాది కోట్ల రూపాయలతో సిసి రోడ్లు రోడ్లు పాఠశాల భవనాలు మంచినీటి ట్యాంకులు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఎన్నో పథకాలను ప్రారంభించి శంకుస్థాపన చేశానని చెప్పారు ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించి ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేయాలని కోరారు ఎన్నికల్లో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు విస్తృతంగా ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్రంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కే దక్కిందని అని చెప్పారు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లతో పాటు అదనంగా ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన చెప్పారు జిల్లా మంత్రుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నానని ఆయన చెప్పారు సమావేశంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ జిల్లా నాయకులుసంకేపల్లి కొండల్ రెడ్డి, మూల రవీందర్ రెడ్డి పేరాల వీరేష్ సుంకరి జనార్ధన్ ప్రేమ్ ప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబెడ్కర్ అభి షేక్ రెడ్డి ఎర్ర యాదగిరి శాగంటి రాములు తుంగతుర్తి మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, వేణు రావు బత్తుల శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే
# చర్యలు తప్పవని హెచ్చరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద .





మీ వార్త న్యూస్ 02 సెప్టెంబర్
: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

వరంగల్ నగరం యాకుబ్ పురా ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ వసతి గృహ నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వరంగల్ పట్టణం చింతల్ యఖుబ్ పురాలో గల ప్రభుత్వ తెలంగాణ కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ బాలుర ఎస్టీ గురుకులాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి సందర్శించి ఈ సందర్భంగా వారు విద్యార్థుల హాజరు తో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను, స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం రాత్రి భోజనం తయారు చేయకపోవడం, భవనంలో అంతర్గత లైటింగ్ లేకపోవడం, గ్రౌండ్ లో వరదనీరు నిల్వ ఉండడం పై వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఏ విషయమైనా వెంటనే పై అధికారులకు, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని అన్నారు. వెంటనే వసతి గృహంలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పెట్టెలో వేయాలని విద్యార్థులకు సూచించారు. బంకర్ బెడ్లను పరిశీలించి, మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు. భవనాన్ని పెయింటింగ్, ఓపెన్ డ్రైన్స్ లకు కవరింగ్ కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలు, వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకుని10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ లో విద్యార్థుల ఫిసిక్స్, బయాలజీ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి విద్యార్థులను అభినందించారు. విద్యా ప్రమాణాలు, మౌలిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని తెలిపారు. గ్రౌండ్ ను వెంటనే చదును చేయడంతో పాటు విద్యార్థుల కొరకు వాలి బాల్, బ్యాడ్మింటన్ నెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ఓపెన్ డార్మెటరి షెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డిటిడిఓ సౌజన్య, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, డిసి ఓ సురేందర్, ప్రిన్సిపాల్ హేమంత్ , వైస్ ప్రెసిపాల్ మధు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్

మీ వార్త సెప్టెంబర్ 2 సూర్యాపేట జిల్లా ప్రతినిధి జహీర్

సూర్యాపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాలుప్రశాంతంగాజరుపుకోవాలని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లాకేంద్రంలోని తాళ్లగడ్డలో బైరు యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరు వెంకన్న గౌడ్, కక్కిరేని నాగయ్య గౌడ్, రాపర్తి రవి,పట్టణ ఉత్సవ కమిటీ సభ్యులు అనంతుల కృపాకర్, రంగరాజు రుక్మారావు,చల్లమల్ల నరసింహ్మ,కారింగుల ఉపేందర్, బడుగుల శ్రీనివాస్,బైరు యువసేన సభ్యులు బైరు సాయికిరణ్, నిఖిల్ భార్గవ్,శశి కుమార్, నవీన్,అభి, ఫణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకోవాలి

- భైంసా ప్రధాన జాతీయ రహదారిలో రాస్తారోకో నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు
- డాక్టర్ కిరణ్ కొమ్రేవార్:-
- మాజీ జిల్లా చేర్మెన్ లోలం శ్యామ్ సుందర్ :-
- విలాస్ గాదెవర్. సమన్వయ కమిటీ సభ్యులు:-





మీ వార్త ప్రతినిధి కుంటాల సెప్టెంబర్ 02

భైంసా పట్టణంలోని బిఆర్ఎస్ నేతలు భారీ ఎత్తున రాస్తారోకో నిర్వహించారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మంత్రులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండిస్తూ భైంసా పట్టణంలోని జాతీయ రహదారిలో రాస్తారోకో నిర్వహించారు లక్షల ఎకరాల పంట పొలాలకు నీరునందించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు మూడు పంటలకు సరిపోయే నీరునందించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు మాటలు మాట్లాడడం సరికాదని తప్పుడు ప్రచారాలను వెనక్కి తీసుకోవాలని ఖండిస్తూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తున్నారని రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠ నేర్పుతారని గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో భారీ వరదల వల్ల పంట నష్టం వాటిన రైతులకు కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో విపత్తు నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకునే వారని రైతుబంధు రైతు బీమా వంటి పథకాలను గడువు సమయంలో రైతులకు అందించి పెట్టుబడి సమయంలో ఆటంకాలు రాకుండా చూసేవారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రైతులకు ఎటువంటి పథకాలు అందడం లేదని రాష్ట్రంలో ఏ మూలన చూసిన యూరియా కొరతలు చేతగాని ప్రభుత్వం తీరు వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మొదలు నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు అన్నారు. కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా ఎదుర్కొనే దమ్ము లేక అక్రమ కేసులతో బాధల తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చిన కేసీఆర్ పనులు తప్పు పట్టడం గమనార్గం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్ర మొత్తంలో రాస్తారోకోలు బంధులు నిర్వహిస్తామని బి ఆర్ ఎస్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు

## రఘుపతి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు

మీ వార్త సెప్టెంబర్ 2 కల్వకుర్తి ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధి రఘుపతి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు
అనంతరం ఆరోగ్య కేంద్రంలోనిసిబ్బందిని విధులు, సమయపాలన గురించి అడిగి తెలుసుకొని సమస్యల గురించి ఆరా తీసారు, మలేరియా, డెంగీ టైఫాయిడ్ వంటి విషజ్వరాల నమోదు తీరును అడిగి తెలుసుకొని వాటి నివారణ చర్యలు, వైద్యం వంటి విషయాల గురించి సుధీర్ఘంగా చర్చించి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో సిద్దంగా ఉండాలని ఆదేశించారు, వర్షాలు అధికంగా కురుస్తున్న కారణంగా ఉత్పన్నమయ్యే అంటువ్యాదుల కట్టడిపై తీసుకుంటున్న ప్రణాళికల అమలు తీరును అడిగి తెలుసుకొని రోగులకు అన్ని విధాల మందులను అందుబాటులో ఉండేటట్లుగా చూడాలని ఆదేశించారు,ఎఎన్ఎం లతో వైద్య సిబ్బంది తో సమావేశమై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించాల్సిన వైద్యం ఇతర సదుపాయాల అమలు విషయమై మార్గ నిర్దేశం చేసారు, ఎప్పటికప్పుడు మెరుగైన సేవలను అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. డిఎంహెచ్ఓ గా నూతన భాధ్యతలను తీసుకొని మొదటి సారిగా రఘుపతి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఇక్కడి వైద్య అధికారి, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెట్ పల్లి లో ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం



మీ వార్త సెప్టెంబర్ 2 మెట్ పల్లి ప్రతినిధి

ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పాత బస్టాండ్ లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ,బిజెపి పార్టీ అక్రమంగా దేశంలో ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిందని తక్షణమే ప్రధాన మంత్రి పదవికి నరేంద్ర మోడీ రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ,అధ్యక్షుడు జెట్టి లింగం,మండల కాంగ్రెస్ తిప్పి రెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాం ప్రసాద్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, మైనార్టీ అధ్యక్షుడు ఎంఏ ముఖీమ్, మాజీ సర్పంచ్ పూదరి నర్సాగౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ మాధవరెడ్డి, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు పొన్నాల ఎల్లేష్ జాకీర్, షేక్ ముహమ్మద్,పుల్ల రాజా గౌడ్, బుర్ర మహేందర్, జాజాల రాజగోపాల్, షకీల్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యం పేట చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించండి- జువ్వాడి కృష్ణారావు

-మాజీ ఎమ్మెల్సీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ సభ్యుడు తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మీ వార్త సెప్టెంబర్ 2మెట్ పల్లి ప్రతినిధి



కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యం పేటలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారాన్ని వెంటనే తెరిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మాజీ మంత్రి ప్రభుత్వం నియమించిన ఫ్యాక్టరీ పునరుద్ధరణ సంఘం సభ్యుడు తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. మెట్ పల్లిలో జీవన్ రెడ్డిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని తమ ప్రాంత రైతులు ఫ్యాక్టరీ కెపాసిటీ కి సరిపడా చెరకును పండించడానికి సిద్ధంగా ఉన్నారని కృష్ణారావు అన్నారు

## గణేష్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్



మీ వార్త సెప్టెంబర్ 2 సూర్యాపేట జిల్లా ప్రతినిధి :



సూర్యాపేట గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలోని 30 వా వార్డులో రంగరాజు రుక్మారావు , ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు , ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఉత్సవ కమిటీ సభ్యులు అనంతుల కృపాకర్, రంగరాజు రుక్మారావు,చల్లమల్ల నరసింహ్మ, గాలి సాయి, రఘు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

జవహర్ నగర్ కమిషనర్ ఎన్ వసంత

జవహర్ నగర్,మీ వార్త సెప్టెంబర్ 2:



బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ ఎన్ వసంత హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ చెన్నాపురం చెరువు సమీపంలో బహిరంగ ప్రదేశంలో ఓ వ్యక్తి చెత్తను వేస్తుండగా మంగళవారం మున్సిపల్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ జవహర్ నగర్ ను పరిశుభ్రమైన నగరంలా తీర్చిద్దడంలో ప్రజల భాగస్వామ్యం తోడవ్వాలని, ఇంటికి వచ్చేఆటోరిక్షాలోనే చెత్తను వేయాలని అన్నారు. జరిమాన బోర్డులు పెట్టిన కొందరు కావాలని చెత్తను వేస్తున్నారని, అలాంటి వారిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశంలో చెత్తను వేసిన వ్యక్తికి రూ. 2వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్ప, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఐక్యత సామరస్యానికి వినాయక చవితి ఉత్సవాలు దోహదం చేస్తాయి

హఠ యోగ గురువులు శంకరాచార్యులు

కెసిఆర్ నగర్ అసోసియేషన్ కమిటీ మహా అన్నదానం

జవహర్ నగర్ సెప్టెంబర్ 2 :



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్ కాలనీ లో మంగళవారం వినాయకుని మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని హఠ యోగ ఆశ్రమం గురువులు శంకరాచార్య ఆధ్వర్యంలో హఠ యోగ సహాయ సహకారాలతో కాలని వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, స్థానిక జర్నలిస్టులు ప్రముఖ యోగా గురువు శంకరాచారి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు బాలు నాయక్, ప్రధాన కార్యదర్శి డి రాజమౌళి, జి నర్సింగ్ రావు, గుడ్డు బాయ్, వెంకటేష్, చేంద్రశేఖర్, రవీందర్, బీజేపీ నాయకులు అనిల్ తో పాటు భక్తులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా రజని

**జగిత్యాల :** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన, విద్యా వేత్త దాసరి రజని నియమితులయ్యారు.రజని ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో నియమించిన అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిసి సంక్షేమ సంఘానికి కృషి చేస్తా అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి బీసీ సంక్షేమ సంఘం మహిళల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు.రజనీ నియామకం పట్లభారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజమ్, వేముల పొచమల్లు, కొత్తకొండ బలాన్నా, బండారి మల్లికార్జున్, వీరన్న ,బొంధుకురి శ్రీనివాస్,బశెట్టి దుబ్బరజనీ, తదితరులు హర్షం వ్యక్తం చేస్తు రజనిని సన్మానించారు.

## ఆచంటలో ఘనంగా పవన్ జన్మదిన వేడుకలు

**ఆచంట :** జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఆచంట జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు హాజరై కేక్ కట్ చేసి బిర్యానీ ప్యాకెట్లు,స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి - కలెక్టర్ బి సత్య ప్రసాద్






మీ వార్త సెప్టెంబర్ 02 స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లాలోని గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఎంపీడీవో ఏఈ డిఈ లు మండల స్పెషల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి కావాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి వంద శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఇసుక, ఇటుక కంకర బేస్ మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్ల లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు .మండల అధికారులతో మరియు మున్సిపల్ అధికారులు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్లు మండల క్లస్టర్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించి ఇచ్చిన గడువులోపు వారి వారికి కేటాయించిన టార్గెట్లు ను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

మండలాల వారిగా గృహ నిర్మాణాల సామాగ్రి ఇసుక ఇటుక కంకర కావాల్సిన వాటిపై తక్కువ ధరలకు ఇప్పించాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గం లోని మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిమాణం కలిగి ఉండాలని లబ్ధిదారులకు తెలియజేయాలని నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు కార్మికులకు అవగాహన కల్పించాలని తెలిపారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి



అవాంతరాలకు తావు లేకుండా పక్కాగా నిర్మాణ ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవోలు జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి, జిల్లా హౌసింగ్ పీడి ప్రసాద్, హౌసింగ్ డిఈ హౌసింగ్ భాస్కర్ మున్సిపల్ కమిషనర్ స్పందన,ఎంపీడీవోలు మండల క్లాస్టర్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవితపై చర్యలు తప్పవా

**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత మరోసారి బీఆర్ఎస్ పై బాణం ఎక్కుపెట్టారు. అయితే ఈసారి నేరుగా పేర్లు బయటపెడుతూ విమర్శలు చేయడంతో పార్టీ రాజకీయంగా ఇబ్బందుల్లో పడినట్లయింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈసారి నేరుగా హరీశ్ రావును లక్ష్యంగా చేసుకుని ఆమె మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇద్దరు, ముగ్గురు నేతలు కలసి కేసీఆర్ పై కుట్రలకు పాల్పడ్డారని కల్వకుంట్ల కవిత అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్ రావు, సంతోష్ రావుది కీలక పాత్ర అని ఆమె చెప్పారు. వీరిద్దరి వెనక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, వారిని కాపాడుతున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. తాను ఇప్పుడు మాట్లాడితే తన వెనక ఎవరో ఉన్నారంటారని, కానీ ఆ అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువుగా మారారని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. తనపై సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నదీ వారేనని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుడిని చేస్తూ కేసీఆర్ పై సీబీఐ విచారణ చేసిందని, తన కడుపు మండిపోతుందని ఆమె ఆవేదన చెందారు. తన తండ్రికి డబ్బు, తిండిపై ఏనాడూ ఆశ లేదని, కేసీఆర్ పరువు పోతే ఆ బాధ తమకు ఉంటుందని చెప్పుకొచ్చారు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో హరీశ్ రావుది కీలక పాత్ర అని అన్నారు. అందుకే నాడు హరీశ్ రావు ను నాడు నీటిపారుదల శాఖ మంత్రిగా తొలగించారని చెప్పారు. తనను అడ్డుకుంటే బిడ్డా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. హరీశ్ రావు, సంతోష్ రావు వల్లే తమ పార్టీ అధినేత కేసీఆర్ కు ఈ పరిస్థితి దాపురించిందని ఆమె ఆవేదన చెందారు. కేసీఆర్ ను అడ్డంపెట్టుకుని వీళ్లిద్దరూ భారీగా ఆస్తులు కూడబెట్టారన్న కవిత, వారిద్దరికీ డబ్బులు మాత్రమే కావాలని ఆవేదన చెందారు. అయితే దీనిపై బీఆర్ఎస్ పార్టీ వెంటనే ఎక్స్ లో స్పందించింది. హరీశ్రావును ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పేర్కొంది. కవిత కామెంట్స్ తర్వాత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు బీఆర్ఎస్ నేతలు బయలుదేరి వెళ్లారు. కేటీఆర్ తో పాటు మధుసూదనాచారి, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదశ్వర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కేసీఆర్ తో సమావేశమై కవిత వ్యాఖ్యలపై చర్చిస్తున్నారు. కవితపై ఇక చర్యలకు దిగే అవకాశముందని తెలిసింది.

**బావతోనే యుద్ధం**



కవిత చేస్తున్న వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. తాజాగా తన బావ, మాజీ మంత్రి, సొంతపార్టీలో అత్యంత కీలకనేత హరీష్ రావు పైనే తీవ్ర ఆరోపణలు చేసి పొలిటికల్ హీట్ పీక్స్ కు తీసుకెళ్లారు. అంతేకాదు ఎంపీ సంతోష్ పై కూడా తీవ్ర స్దాయిలో విరుచుకుపడ్డారు కవిత. కాలేశ్వరం నిర్మాణంలో హరీష్ రావు అవినీతికి పా?ల్పడలేదా.. అంటూ విమర్శలు మొదలు పెట్టిన కవిత సంతోష్ ,హరీష్ రావు ఇద్దరూ కలసి తన తండ్రి కేసీఆర్ పై అవినీతి మరకలు అంటించే ప్రయత్నం చేస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు మరో అడుగు ముందుకేసి వీరిద్దరి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ రెచ్చిపోయారు. బీఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్ పార్టీలో కీలక నేతలు, కేసీఆర్ కు అత్యంత సన్నిహితులు. హరీష్ రావు అయితే ఇంక చెప్పక్కర్లేదు. పార్టీలో కేసీఆర్ తరువాత కీలక నిర్ణయాలు తీసుకునేది కేటీఆర్, హరీష్ లే. మరి అంతలా పార్టీకి విధేయతగా ఉండే హరీష్ రావుపై కవిత చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే కాదు, తెలంగాణ రాజకీయాల్లో పొలిటికల్ తుఫాన్ కు కారణమైయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాజాగా సిబిఐ ఎంక్వరీకి సిఫార్సు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. దీనిపై మీడి?యా సమావేశం ఏర్పాటు చేసిన కవిత, బిఆర్ ఎస్ కు మద్దతుగా మాట్లడుతారని అంతా అనుకున్నారు. టార్గెట్ కాంగ్రెస్ గా ఆమె ప్రసంగం ఉంటుం దని ఊహించారు. కానీ అందరి లెక్కలు తలకిందులైయ్యేలా సొంత పార్టీ బీఆర్ ఎస్ పై , నేరుగా బావ హరీష్ రావులనే విమర్శలతో ఢీ కొట్టింది కవిత.గతంలో బీఆర్ ఎస్ లో నెలకొన్న అసంతృప్తిపై కేసీఆర్ కు కవిత రాసిన లేఖతో మొదలై చిచ్చు, తాజాగా హరీష్ రావు,సంతోష్ పై చేసిన విమర్శలతో అగ్నిపర్వతం బద్దలైనట్లుగా సెగలు పుట్టిస్తోంది. తన తండ్రికి లేఖ, లీక్ తరువాత మీడియాతో మాట్లడిన కవిత బిఆర్ఎస్‌లో తన తండ్రి కేసీఆర్ దేవుడని, ఆయన చుట్టూ కొన్ని దెయ్యాలున్నాయని, ఆ దెయ్యాల వల్ల పార్టీ నష్టపోతోందని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ తరువా?త అనేకసార్లు నేరుగా పార్టీపై విమర్శలు చేసినప్పటికీ ఒక్క జగదీష్ రెడ్డి ప్రస్తావన తప్ప, బీఆర్ ఎస్ లో ఎవరినీ పేర్లు చెప్పలేదు. నేరుగా పేర్లు ప్రస్తావించి తీవ్ర స్దాయిలో విమర్శించలేదు. తాజాగా కవిత మాట్లడుతూ హరీష్ ,సంతోష్ వారి స్వార్ధం కోసం తన తండ్రిని వాడుకున్నారని, ఇప్పుడు సిబిఐ ఎంక్వరీ వరకూ పరిస్దితి తీసుకొచ్చారని విరుచుకు పడ్డారు. కవిత తాజాగా విమర్శల నేపధ్యంలో బిఆర్ ఎస్ లో విభేదాలు పీక్స్ చేరుకున్నాయని క్లారిటీ వచ్చినట్లయ్యింది. అంతేకాదు సొంత బావ హరీష్ రావుతో ఇకపై డైరెక్ట్ పొలిటికల్ వా?ర్ కు తాను సిద్దంగా ఉన్నాననే సంకేతాలిచ్చినట్లుగా తెలుస్తోంది. ఈరోజు వరకూ కేటీఆర్ కు కవితకు మధ్య చెడిందని, కేటీఆర్ పై కక్షతోనే ఇలా మాట్లడుతోందనే ఊహాగానాలకు చెక్ పెట్టేలా తెరపైకి హరీష్ పేరు తెచ్చి, నా కక్ష అన్నపై కాదు బావపై అన్నట్లుగా కవిత వ్యాఖ్యలతో ఓ క్లారిటీ వచ్చిందనే టాక్ వినిపిస్తోంది. కవిత వ్యాఖ్యలు తరువాత బీఆర్ ఎస్ లో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. కేసీఆర్ పై సిబిఐ ఎంక్వరీ వేసిన తరువాత బిఆర్ ఎస్ పార్టీ ఉంటే ఎంత , పోతే ఎంత.. అంటూ కవిత అన్న మాటలు ఏకంగా పార్టీనేతల్లో తీవ్ర ఆగ్రహనికి కారణమైనట్లు తెలుస్తోంది. కవిత వర్సెస్ హరీష్ రావు వివాదంలో పార్టీ మద్దతు హరీష్ కే నంటూ బిఆర్ ఎస్ సోషల్ మీడియా పోస్టుల ద్వారా క్లారిటీ ఇస్తోంది. ఇదిలా ఉంటే కాలేశ్వరం పై సిబిఐ అంటూ కాంగ్రెస్ పా?ర్టీ ఇచ్చిన ఊహించని షాక్ లో ఉన్న బిఆర్ ఎస్ నేతలకు అంతకు మించి అన్నట్లుగా తాజాగా కవిత చేసిన విమర్శలపై హరీష్ రావు, సంతోష్ లు ఎలా స్పందిస్తారో చూడాలి.

# పళ్లు తోముకున్న వెంటనే నీళ్లు ఎందుకు తాగొద్దు?

పళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి నోటి పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా దంత వైద్యుడిని సందర్శించడం అవసరం. నోటి ఆరోగ్యం మొత్తం శరీర ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. కాబట్టి నోటి సమస్యలు గుండె జబ్బులు వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చు. ఉదయం, రాత్రి బ్రష్ చేసిన తర్వాత నీరు త్రాగవద్దని అంటారు. కానీ దీని వెనుక ఉన్న కారణం ఏంటో మీకు తెలుసా? బ్రష్ చేసిన తర్వాత టూత్‌పేస్ట్ నుండి పలుచని ఫ్లోరైడ్ పొర మన దంతాలపై పేరుకుపోతుంది. ఈ పొర బ్యాక్టీరియాతో పోరాడి ఎనామెల్‌ను బలపరుస్తుంది. ఫ్లోరైడ్ యొక్క పని దంతాలను కావిటీస్ నుండి రక్షించడం. ఎనామెల్ దెబ్బతినకుండా నిరోధించడం. ఉదయం, రాత్రి బ్రష్ చేసిన తర్వాత నీరు త్రాగవద్దని అంటారు. కానీ దీని వెనుక ఉన్న కారణం ఏంటో మీకు తెలుసా? బ్రష్ చేసిన తర్వాత టూత్‌పేస్ట్ నుండి పలుచని ఫ్లోరైడ్ పొర మన దంతాలపై పేరుకుపోతుంది. ఈ పొర బ్యాక్టీరియాతో పోరాడి ఎనామెల్‌ను బలపరుస్తుంది. ఫ్లోరైడ్ యొక్క పని దంతాలను కావిటీస్ నుండి రక్షించడం. ఎనామెల్ దెబ్బతినకుండా నిరోధించడం. మీరు బ్రష్ చేసిన వెంటనే నీరు త్రాగినా లేదా శుభ్రం చేసినా ఈ ఫ్లోరైడ్ త్వరగా కొట్టుకుపోతుంది. దీని కారణంగా టూత్‌పేస్ట్ ప్రభావం అసంపూర్ణంగా ఉంటుంది. మీ దంతాలు కావిటీస్ నుండి పూర్తిగా రక్షించబడవు. దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. ఫ్లోరైడ్ దాని ప్రభావాన్ని చూపించడానికి కనీసం 10-15 నిమిషాలు పడుతుంది. అప్పుడు మాత్రమే అది ఎనామెల్‌ను బలోపేతం చేస్తుంది. మీరు ఆరోగ్యకరమైన దంతాలను కోరుకుంటే



మీరు బ్రష్ చేసిన తర్వాత కొంత సమయం వేచి ఉండాలి. నీరు మాత్రమే కాదు, టీ-కాఫీ లేదా ఏదైన తినడం కూడా బ్రష్ చేసిన వెంటనే మానుకోవాలి. మీ ఈ ఒక్క అలవాటుతో మీరు మీ దంతాలను బలంగా, చాలా కాలం పాటు కావిటీస్ లేకుండా ఉంచుకోగలుగుతారు. ఇది మీ ఆరోగ్యకరమైన చిరునవ్వును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. ఆరోగ్య కరమైన దంతాల కోసం రోజుకు రెండుసార్లు బ్రష్ చేయాలని దంతవైద్యులు సిఫార్సు చేస్తారు. ఇది దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. మంచి అలవాట్లతో మీ దంతాలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



# ఈ లక్షణాలు కనిపిస్తే డయాబెటిస్ ఉన్నట్లే..

ఉదయం పూట మీకు కొంచెం అలసటగా లేదా బలహీనంగా అనిపిస్తుందా? ఎట్టి పరిస్థితుల్లోనూ దానిని విస్మరించవద్దు.. ఎందుకంటే.. కొన్నిసార్లు ఈ చిన్న సమస్యలు కూడా పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చు.. ముఖ్యంగా డయాబెటిస్ కు కారణం కావచ్చు. ఇది క్రమంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది. దీని లక్షణాలు మొదట ఉదయాన్నే కనిపించడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో, ఈ లక్షణాలను సకాలంలో గుర్తించి వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. చెడు జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా దేశంలో డయాబెటిస్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ బాధితులుగా మారుస్తోంది. వాస్తవానికి , ఈ దీర్ఘకాలిక వ్యాధి చాలా ప్రమాదకరమైనది. ఇది క్రమంగా శరీరాన్ని బలహీనపరుస్తుంది. సకాలంలో గుర్తించకపోతే, ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోవచ్చు. పరిస్థితి మరింత దిగజారే వరకు చాలా మందికి దాని లక్షణాలు తెలియవు. డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక వ్యాధి.. ఇది శరీరం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేనప్పుడు లేదా ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించలేనప్పుడు ఇది సంభవిస్తుంది. అలసట - బలహీనత: మీరు ప్రతి ఉదయం అలసిపోయి బలహీనంగా అనిపిస్తే.. అది ఒక హెచ్చరిక సంకేతం కావచ్చు. ఈ రకమైన లక్షణం మధుమేహాన్ని సూచిస్తుంది. ఉదయం తక్కువ శక్తి అంటే శరీరంలో ఏదో సమస్య ఉందని అర్థం. అధిక రక్తంలో చక్కెర స్థాయిల కారణంగా మీరు నీరసంగా లేదా శక్తి లేనట్లు బలహీనంగా అనిపించవచ్చు. తరచుగా దాహం వేయడం: ఉదయం నిద్ర లేచినప్పుడు చాలా దాహం వేయడం, అలాగే.. మీ నోరు త్వరగా ఎండిపోవడం రక్తంలో అధిక చక్కెరకు సంకేతం కావచ్చు. చక్కెర స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు, మూత్రపిండాలు మూత్రం ద్వారా అదనపు గ్లూకోజ్‌ను విసర్జించడానికి ప్రయత్నిస్తాయి. దీని వల్ల శరీరం నిర్జలీకరణానికి గురవుతుంది. ఇవి మధుమేహం లక్షణాలు కావొచ్చు.. అస్పష్టమైన దృష్టి: అధిక రక్తంలో చక్కెర కళ్ళను కూడా ప్రభావితం చేస్తుంది. కొన్నిసార్లు రక్తంలో చక్కెర పెరుగుదల కారణంగా మనం సరిగ్గా చూడలేము. మీరు అకస్మాత్తుగా అస్పష్టమైన దృష్టిని అనుభవించడం ప్రారంభిస్తే, మీ రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా ఉందని అర్థం.. తరచుగా మూత్ర విసర్జన: రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, మూత్రపిండాలు ఎక్కువ నీటిని విసర్జిస్తాయి. దీనివల్ల తరచుగా మూత్ర విసర్జన జరుగుతుంది.

# పెసర పప్పు ఆరోగ్య ప్రయోజనాలు?

పప్పులో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇది ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పప్పులో అనేక రకాలు ఉన్నాయి. శనగపప్పు, కందిపప్పు, ఎర్రపప్పు, పుట్నాల పప్పు, కానీ, పెసర పప్పు అత్యంత ఆరోగ్యకరమైనది అంటున్నారు ఆరోగ్యనిపుణులు. ఇందులో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, పొటాషియం, అనేక విటమిన్లు ఉన్నాయి. ఇవి అనేక వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది: పెసర పప్పులో మెగ్నీషియం ఉంటుంది. దీని కారణంగా ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. మీకు అధిక రక్తపోటు సమస్య ఉంటే, మీరు మీ ఆహారంలో మూంగ్ పప్పును తప్పక తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ వ్యవస్థ కోసం: పెసర పప్పులో ఫైబర్ పుష్కలంగా లభిస్తుంది. ఇది అజీర్ణం, గుండెల్లో మంట సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దీని వినియోగం జీర్ణ శక్తిని బలోపేతం చేస్తుంది. మీ ఎముకలను బలంగా చేసుకోండి: పెసర పప్పులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. పగుళ్ల సమస్య ఉంటే, ఖచ్చితంగా మూంగ్ పప్పును ఆహారంలో చేర్చుకోవాలని చెబుతున్నారు. మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుకోండి: పెసర పప్పులో విటమిన్ సి, విటమిన్ బి5, విటమిన్ బి6 సమృద్ధిగా ఉంటాయి.. ఇది కంటి ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉండే విటమిన్ సి రెటీనాను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మం, జుట్టుకు ప్రయోజనకరమైనది: పెసర పప్పు చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా



తీసుకోవడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు నయం అవుతాయి. మీరు మీ రోజువారీ ఆహారంలో పెసర పప్పును తీసుకుంటే ముఖం ముడతలు, మచ్చలు మొదలైన వాటిని తగ్గించవచ్చు. మూంగ్ పప్పులో ఉండే రాగి జుట్టు మూలాలను బలపరుస్తుంది. అలాగే, హెయిర్ మాస్క్‌గా వాడితే జుట్టును మందంగా, పొడవుగా, మెరిసేలా చేస్తుంది.

# నల్లమిరియాలలో దాగున్న అద్భుత ఆరోగ్య రహస్యాలు!



నల్ల మిరియాలను సుగంధ ద్రవ్యాల రాజు అని పిలుస్తారు. వంటకు రుచిని ఇవ్వడమే కాకుండా ఇవి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. మిరియాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మితంగా తీసుకోవడం తప్పనిసరి. నల్ల మిరియాలను సుగంధ ద్రవ్యాల రాజు అని పిలుస్తారు. ఇవి వంటకు రుచిని ఇవ్వడమే కాకుండా.. మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేదంలో వీటిని మందుగా కూడా వాడుతారు. మనం రోజూ తినే ఆహారంలో మిరియాలను చేర్చుకుంటే.. మన శరీరానికి చాలా రక్షణ దొరుకుతుంది. నల్ల మిరియాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మిరియాలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. అల్జీమర్స్ వంటి వ్యాధులను కూడా నివారించడానికి సహాయపడతాయి. మిరియాలలో పైపెరిన్ అనే ఒక రసాయనం ఉంటుంది. ఇది క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మిరియాలలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మన శరీరంలోని కణాలను కాపాడతాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి నల్ల మిరియాలు సహాయపడతాయి. కొద్దిగా వాడితే హై బ్లడ్ షుగర్ తగ్గే అవకాశం ఉంది. మిరియాలు మన జీర్ణ ఎంజైమ్ లను ఉత్తేజపరుస్తాయి. మనం తినే భోజనంతో పాటు వీటిని తీసుకుంటే జీర్ణక్రియ సులభంగా జరుగుతుంది. మిరియాల లోని గుణాలు గ్యాస్ సమస్యలను కూడా తగ్గిస్తాయి. నల్ల మిరియాలను మితంగా వాడితేనే మంచిది. ఎక్కువగా తింటే గ్యాస్, కడుపు మంట వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఎంత తినాలనేది డాక్టర్ ను అడిగి తెలుసుకోవడం మంచిది. నల్ల మిరియాలు కేవలం రుచి కోసం మాత్రమే కాదు.. అవి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. జీర్ణక్రియకు సహాయపడతాయి. రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతాయి. మెదడు ఆరోగ్యాన్ని కాపాడతాయి. కానీ ఎప్పుడూ మితంగానే తీసుకోవాలి.

# పెయిన్ కిల్లర్స్‌తో యాంటీబయాటిక్స్ కలిపి వేసుకుంటున్నారా?

మనలో చాలా మంది నొప్పి మందులను యాంటీబయాటిక్స్‌తో కలిపి వాడుతుంటారు. కానీ తాజా పరిశోధనలు ఇది చాలా ప్రమాదకరమని చెబుతున్నాయి. ఇలాంటి కలయిక వల్ల బ్యాక్టీరియా మరింత శక్తివంతమై యాంటీబయాటిక్స్‌ను తట్టుకునే స్థితికి చేరుకుంటుంది. దీని ఫలితంగా సాధారణ ఇన్ఫెక్షన్లకే పెద్ద ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. సాధారణంగా మనం వాడే నొప్పి మందులను యాంటీబయాటిక్స్‌తో కలిపి వేసుకుంటే.. అది చాలా ప్రమాదకరం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల బ్యాక్టీరియా మరింత త్వరగా ఆ యాంటీబయాటిక్ లను తట్టుకునే శక్తిని పెంచుకుంటుంది. ఫలితంగా ఆ సూక్ష్మక్రిములు ఇంకా ప్రమాదకరంగా మారతాయి. దక్షిణ ఆస్ట్రేలియా యూనివర్సిటీలో చేసిన పరిశోధనలో ఈ విషయం బయటపడింది. నొప్పి మందులు ఒంటరిగా వాడినా కూడా బ్యాక్టీరియా నిరోధకత పెరుగుతుంది. కానీ వాటిని యాంటీబయాటిక్స్‌తో కలిపి వాడినప్పుడు.. ఆ నిరోధకత మరింత వేగంగా పెరిగింది. నిపుణులు చెప్పిన దాని ప్రకారం.. యాంటీబయాటిక్ నిరోధకత అనేది మనం అనుకున్నదానికంటే చాలా క్లిష్టమైన సమస్య. ఇది కేవలం యాంటీబయాటిక్‌ల వల్ల మాత్రమే కాదు.. మనం వాడే ఇతర మందుల వల్ల కూడా పెరుగుతుంది. ముఖ్యంగా వృద్ధులు ఒకేసారి చాలా మందులు వాడేటప్పుడు ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇబుప్రోఫెన్, పారాసెటమాల్‌తో పాటు.. మధుమేహానికి వాడే మెట్ఫార్మిన్, కొలెస్ట్రాల్‌కు వాడే అటోర్వాస్టాటిన్ వంటి మందులను ఒకేసారి వాడినప్పుడు కూడా ఇలాంటి సమస్యే వస్తుందని పరిశోధకులు గుర్తించారు. దీని వల్ల ఈ మందులను వాడటం మానేయాలని కాదు.. కానీ యాంటీబయాటిక్స్‌తో కలిపి వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. 2024లో ప్రచురించబడిన మరో అధ్యయనం ప్రకారం.. యాంటీబయాటిక్‌లకు తట్టుకునే ఈ రకమైన బ్యాక్టీరియా వల్ల 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 3.9 కోట్ల మంది ప్రాణాలు ప్రమాదంలో పడవచ్చు. ఆధునిక వైద్యంలో యాంటీబయాటిక్ నిరోధకత ఒక పెద్ద సమస్య. నొప్పి మందులను యాంటీబయాటిక్స్‌తో కలిపి వాడితే ఈ సమస్య పెరుగుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. వైద్యుల సలహాలు తీసుకోవడం, అనవసరమైన యాంటీబయాటిక్స్ వాడకాన్ని తగ్గించడం ద్వారా ఈ ప్రమాదకరమైన పరిస్థితిని నివారించవచ్చు.



## బిజినెస్

### త్వరలో అందుబాటులోకి రానున్న ఆన్‌లైన్ గేమింగ్ చట్టం



ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అతి త్వరలో అందుబాటులోకి వస్తుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ కార్యదర్శి ఎస్ కృష్ణన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 21న ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ చట్టం-2025ని పార్లమెంటు ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ చట్టం ఈ-స్పోర్ట్స్, ఇతర ఆన్‌లైన్ గేమ్‌లను ప్రోత్సహిస్తూనే అన్ని రకాల ఆన్‌లైన్ మనీ గేమ్‌లను నిషేధిస్తుంది. ఇప్పటికే దీనికి రాష్ట్రపతి ఆమోదం కూడా లభించింది. ప్రభుత్వం నోటిఫై చేసిన తర్వాత ఈ చట్టం అమల్లోకి వస్తుంది. అనుకున్న సమయం కంటే చాలా త్వరగా ఈ చట్టం అమలులోకి వస్తుంది. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎస్ కృష్ణన్ సెమీకండక్టర్లపై జరిగిన ఐసీఈఏ ఈవెంట్ సందర్భంగా అన్నారు. గత వారం ఆర్థిక సేవల శాఖ, ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖతో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు జరిపిన సంయుక్త సమావేశంలో బిల్లు నిబంధనను అమలు చేయడానికి వివరణాత్మక మార్గదర్శకాలను, ఆన్‌లైన్ మనీ గేమ్‌ల కోసం లావాదేవీలను సమీక్ష నిర్వహించే వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సమయాన్ని కోరాయి. ఈ చట్టం ఆన్‌లైన్ మనీ గేమ్‌లకు సంబంధించిన ప్రకటనలను, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అటువంటి గేమ్‌లలో నిధులను బదిలీ చేయకుండా నిషేధిస్తుంది. అందుకే బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఆర్థిక పరమైన లావాదేవీల తనిఖీలకు సమయం కోరాయి. ఆన్‌లైన్ మనీ గేమ్స్ గురించి యాడ్స్ వేస్తే 2 ఏళ్ల జైలుశిక్ష, రూ. 50 లక్షల జరిమానా విధించనున్నారు. అంతేకాకుండా ఆన్‌లైన్ మనీ గేమ్స్‌కు ఆర్థిక సహకారం అందించే వారికి 3 ఏళ్ల జైలుశిక్ష, రూ. కోటి వరకు జరిమానా విధిస్తారు. పదే పదే చట్టాన్ని ఉల్లంఘిస్తే 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2 కోట్ల జరిమానా విధించనున్నారు.

### రూ. 1.05 లక్షల మార్కు దాటిన బంగారం



బంగారం ధరలు హద్దుల్లేకుండా దూసుకెళు_న్నాయి. ఇప్పటికే భారీగా పెరిగిన ధరలను చూసి సామాన్యులు కొనేందుకు దూరమవుతుండగా, తాజాగా పసిడి ధరలు సరికొత్త రికార్డు గరిష్టాలకు చేరాయి. వరుసగా ఆరో రోజు బంగారం రూ. 1,000 పెరగడంతో దేశ రాజధానిలో సోమవారం పది గ్రాములు రూ. 1,05,670 వద్ద కొత్త గరిష్ఠాలను తాకింది. ఇందుకు ప్రధానంగా అమెరికా ఫెడ్ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు, గ్లోబల్ మార్కెట్లలో డిమాండ్ పెరగడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం హైదరాబాద్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సోమవారం రూ. 930 పెరిగి 10 గ్రాములకు రూ. 1,05,880 (అన్ని పన్నులు కలిపి) జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పసిడి రూ. 850 పెరిగి రూ. 97,050 వద్దకు చేరింది. యూఎస్ ఫెడ్ వ్యవహారంలో పెరుగుతున్న ఆందోళనలు, టారిఫ్ విధానాలపై పెరిగిన అనిశ్చితి మధ్య పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు మొగ్గు చూపడంతో ధరలు అత్యధికంగా పెరుగుతున్నాయని వ్యాపారులు తెలిపారు. మరోవైపు వెండి ధరలు కూడా రూ. 1,000 పెరిగి కిలోగ్రాముకు రూ. 1,36,000 (అన్ని పన్నులు కలిపి) కొత్త గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్‌లో డిమాండ్ కారణంగా దేశీయ మార్కెట్లలో వెండి రికార్డు స్థాయిలో పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు 3,470.51 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# నిబంధనల ప్రకారమే రష్యా చమురు కొనుగోళ్లు



రష్యా చమురు, ఇంధన వాణిజ్యాన్ని కొనుగోలు చేయడంలో భారత్ ఎటువంటి నియమాలను ఉల్లంఘించలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు. సోమవారం ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. భారత ప్రభుత్వం అంతర్జాతీయ నిబంధనలను గౌరవించడంతోనే గ్లోబల్ మార్కెట్లలో చమురు ధరలు పెరగకుండా స్థిరంగా ఉన్నాయి. ఈ సందర్భంగా వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో రష్యా చమురుకు భారత్ 'లాండ్రోమ్యాట్'గా మారిందన్న వ్యాఖలను కేంద్ర మంత్రి తోసిపుచ్చారు. ఆయన వ్యాఖ్యలు వాస్తవానికి ఏ మాత్రం పొంతనలేదని తెలిపారు. అంతేకాకుండా రష్యా చమురును కొనుగోలు చేసి భారత్ లాభపడిందనే వ్యాఖ్యలనూ ఆయన తిప్పికొట్టారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడానికి చాలా కాలం ముందు నుంచే భారత్ అతిపెద్ద పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశంగా ఉందని, ఎగుమతుల పరిమాణం, మార్జిన్‌లు అంతే ఉన్నాయని అన్నారు. కొంతమంది విమర్శకులు భారత్ రష్యా చమురు కోసం 'లాండ్రోమాట్'గా మారిందని ఆరోపిస్తున్నారు. అందులో ఏ మాత్రం నిజం లేదనిని పేర్కొన్నారు. రష్యా నుంచి కొనే చమురు ధరలు జీ7 దేశాలు విధించే ప్రైస్ క్యాప్‌కు అనుకూలంగా ఉన్నాయి. ఈ ప్రైస్ క్యాప్ జీ7 దేశాలు రష్యా ఆదాయాన్ని నియంత్రించడం కోసం తెచ్చిందనే విషయాన్ని గుర్తించుకోవాలి. ప్రపంచ చమురు ధరలను స్థిరంగా ఉండటంలో కీలక యంత్రాంగంగా భారత్ పని చేస్తోందని మంత్రి వెల్లడించారు. కాగా, ఇటీవల పీటర్ నవారో మాట్లాడుతూ, భారత్ లాండ్రోమ్యాట్‌గా ఉండటం మూలంగా ఓ వర్గం లాభపడుతోంది. అందుకు భారత్ తన ప్రజలను పణంగా పెడుతోందని, దాన్ని అడ్డుకోవాలన్నారు. ఉక్రెయిన్ ప్రజలను బలి తీసుకుంటున్న ఈ ధోరణి, అమెరికనలు చెల్లింపుదారులుగా ఏం చేయాలనేది చూడాలన్నారు. భారత్ లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత నరేంద్ర మోడీ పుతిన్, జిన్‌పింగ్‌లతో ఎందుకని అంటకాగుతున్నారో అర్థం కావట్లేదని అన్నారు. ఈ క్రమంలోనే హర్దీప్ సింగ్ తాజా వ్యాఖ్యలు చేశారు.

## యూపీఐ ఆగస్టులో 20 బిలియన్ లావాదేవీల రికార్డు



భారతదేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) చారిత్రక ఘనత సాధించింది. తొలిసారిగా ఒకే నెలలో 20.01 బిలియన్ (2000 కోట్లు) లావాదేవీల మార్కును అధిగమించి సరికొత్త రికార్డు నెలకొల్పింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ఆగస్టు 2025 గణాంకాలను సోమవారం విడుదల చేసింది, ఇది యూపీఐ యొక్క విశేష వృద్ధిని స్పష్టం చేస్తుంది. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం, ఆగస్టు 2025లో యూపీఐ ద్వారా 20.01 బిలియన్ లావాదేవీలు నమోదయ్యాయి, ఇది జులై నెలలో నమోదైన 19.47 బిలియన్ లావాదేవీలతో పోలిస్తే 2.8 శాతం అధికం. వార్షిక ప్రాతిపదికన, ఈ వృద్ధి 34 శాతంగా ఉంది. లావాదేవీల విలువ రూ. 24.85 లక్షల కోట్లుగా నమోదైంది, గత ఏడాదితో పోలిస్తే 24 శాతం పెరుగుదలను సూచిస్తుంది. సగటున రోజుకు 645 మిలియన్ లావాదేవీలు జరిగాయని, ఒక్కో రోజు సగటు విలువ రూ. 80,177 కోట్లుగా ఉందని ఎన్‌పీసీఐ తెలిపింది. ఆగస్టు 2న ఒకే రోజు 700 మిలియన్ లావాదేవీలతో యూపీఐ మరో రికార్డు సృష్టించింది. ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక ప్రకారం, డిజిటల్ చెల్లింపుల్లో మహారాష్ట్ర 9.8 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది, కర్ణాటక (5.5 శాతం) మరియు ఉత్తరప్రదేశ్ (5.3 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పీ2ఎం (వినియోగదారుల నుంచి వ్యాపారులకు) లావాదేవీలు గణనీయంగా పెరిగాయి, 2020 జూన్‌లో 39 శాతంగా ఉన్న వాటా 2025 జులై నాటికి 64 శాతానికి చేరింది. కిరాణా సామాను (24.3 శాతం లావాదేవీలు) మరియు రుణ వసూళ్లు (12.8 శాతం విలువ) వంటి విభాగాల్లో యూపీఐ వాడకం అధికంగా ఉంది. యూపీఐ లావాదేవీల వృద్ధి దేశంలో చలామణిలో ఉన్న నగదు (సీఐసీ) కంటే చాలా వేగంగా ఉందని ఎస్బీఐ నివేదిక సూచిస్తుంది. 2025 ఏప్రిల్-జులై మధ్య యూపీఐ సగటు నెలవారీ లావాదేవీల విలువ రూ. 24,554 బిలియన్‌గా ఉండగా, సీఐసీ వృద్ధి కేవలం రూ. 193 బిలియన్‌గా ఉంది. ఈ వేగవంతమైన వృద్ధి ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహిస్తోంది, డిజిటల్ చెల్లింపుల ద్వారా వ్యాపారులు మరియు వినియోగదారులకు సౌలభ్యాన్ని అందిస్తోంది. ఆగస్టు 2025లో యూపీఐ 20.01 బిలియన్ లావాదేవీలను నమోదు చేసింది, ఇది చరిత్రలో తొలిసారిగా 20 బిలియన్ మార్కును అధిగమించింది.

# కొత్త స్పాన్సర్ వేటలో బీసీసీఐ.. రూ.300 కోట్ల టర్నోవర్ ఉంటేనే ఛాన్స్!



భారత క్రికెట్ నియంత్రణ మండలి కొత్త జెర్సీ స్పాన్సర్ వేటలో పడింది. కేంద్ర తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్, గ్యాంబ్లింగ్ నియంత్రణ చట్టం కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు చేసుకున్న బీసీసీఐ.. టీమిండియా కొత్త స్పాన్సర్ కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. ఆసక్తి గల కంపెనీల నుంచి బిడ్డింగ్ స్వీకరిస్తామని తెలిపింది. స్పాన్సర్ నియమ నిబంధనల గురించిన వివరాలు సెప్టెంబర్ 2 మంగళవారం నుంచి అందుబాటులో ఉంచనుంది. అంతేకాదు దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 16 తుది గడువుగా నిర్ణయించింది బీసీసీఐ. కొత్త స్పాన్సర్ ఎంపిక విషయంలో మాకు స్పష్టత ఉంది. ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధం విధించినందున డ్రీమ్ 11 వంటి సంస్థలతో బీసీసీఐ స్పాన్సర్‌షిప్‌ను కొనసాగించదు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఆంక్షల కారణంగా డ్రీమ్ 11తో ఒప్పందం ముగిసిపోయింది. అందుకే కొత్త స్పాన్సర్ ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. ఆశావహులు సెప్టెంబర్ 16లోపు బిడ్డింగ్ వేయాలి అని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించాడు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్త స్పాన్సర్ ఎంపిక చేపట్టనుంది బీసీసీఐ. అందుకే.. స్పాన్సర్‌కు ఉండాల్సిన అర్హత ప్రమాణాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. ఆర్థికంగా, వ్యక్తిగతంగా కొన్ని లక్షణాలు ఉన్న వాటినే పరిశీలిస్తామని భారత బోర్డు స్పష్టంగా పేర్కొంది. అవేంటంటే.. గత మూడేళ్ల కాలంలో కంపెనీ టర్నోవర్ సగటున రూ. 300 కోట్లు ఉండాలి. కంపెనీ నికర ఆస్తుల విలువ గత మూడేళ్లలో రూ. 300 కోట్లు ఉండి తీరాలి.

**వ్యక్తిగతంగా అయితే..**

కంపెనీపై, ఆ సంస్థ యజమానిపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. మోసాలకు పాల్పడం, ఆర్థిక నేరాల్లో భాగమవ్వడం వంటివి అన్నమాట. బీసీసీఐ నిబంధనల ప్రకారం ఆర్థికపరమైన ప్రయోజనాల్లో వైరుధ్యం ఉండకూడదు. ఏదైనా నేరం కింద రెండేళ్లకు పైగా జైలు జీవితం అనుభవించకూడదు. మరీ ముఖ్యంగా రిజర్వ్ బ్యాంక్ ఇండియా జాబితాలో ఉద్దేశపూర్వక ఎగవేతదారుగా ఉండకూడదు. అథ్లెటిక్స్, క్రీడా దుస్తులతో పాటు పరికరాల తయారీ కంపెనీలు బిడ్డింగ్ వేయవచ్చు. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, ఫైనాన్షియల్ సర్వీస్ అందించే కంపెనీలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆల్కహాల్ లేని శీతల పానీయాల కంపెనీలు కూడా అర్హులే. బీమా కంపెనీలతో పాటు ఫ్యాన్స్ మిక్సర్ గ్రౌండర్స్, సేఫ్టీ లాక్స్ సంస్థలు కూడా ఆసక్తి ఉంటే బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చు.

**బిడ్డింగ్‌కు వీళ్లు అనర్హులు**

ఆన్‌లైన్ మనీ గేమింగ్, బెట్టింగ్ లేదా గ్యాంబ్లింగ్‌తో సంబంధం ఉన్న కంపెనీలు. క్రిప్టో కరెన్సీకి సంబంధించిన వ్యాపారాలతో ముడిపడి ఉన్న కంపెనీలు. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ చట్టం 2025 ప్రకారం నిషేధిత జాబితాలో ఉన్న కంపెనీలు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి ముందే జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు కావడంతో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది. అయితే.. ఆసియా కప్ జరుగుతుండగానే కొత్త స్పాన్సర్‌ను వెతికే పనిలో పడింది బీసీసీఐ. తొలి పోరులో భారత్ సెప్టెంబర్ 10న ఆతిథ్య యూఏఈతో.. సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో.. సెప్టెంబర్ 19న ఒమన్‌తోతలపడనుంది.

### బుమ్రాతో నాకు పోలికా?.. మేమిద్దరం..: వసీం అక్రమ్



జస్ప్రీత్ బుమ్రా.. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. అన్ని ఫార్మాట్లలో టీమిండియా పేస్ దళానికి నాయకుడిగా వ్యవహరిస్తున్నాడు. బుమ్రా బౌలింగ్ చేస్తుంటే ప్రత్యర్థి బ్యాటర్ వెన్నులో వణుకు పుట్టాల్సిందే. ఇంగ్లండ్ పర్యటనలో కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడినప్పటికి తన అత్యుత్తమ ప్రదర్శనను బుమ్రా ఇచ్చాడు. ఇటీవలే తన ఫిట్‌నెస్ టెస్టులను క్లియర్ చేసిన ఈ టీమిండియా పేస్ గుర్రం.. ఆసియాకప్-2025కు సిద్దమవుతున్నాడు. ఈ నేపథ్యంలో బుమ్రాపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్వింగ్ సుల్తాన్ వసీం అక్రమ్ ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రస్తుత తరంలో బుమ్రాను మించిన బౌలర్ మరొకరు లేరని అక్రమ్ కొనయాడాడు. అదేవిధంగా బుమ్రాను తన పోల్చడంపై ఈ పాక్ దిగ్గజం స్పందించాడు. కాగా ఇప్పటికే చాలా సందర్భాల్లో మాజీలు బుమ్రాను అక్రమ్‌తో పోల్చారు. ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కామెంటేటర్‌గా వ్యవహరించిన భారత మాజీ పేసర్ వరుణ్ అరుణ్ అయితే ఏకంగా వసీం అక్రమ్ కంటే బెటర్ బౌలర్ అని పేర్కొన్నాడు. అయితే వసీం అక్రమ్ కూడా 90లలో తన పేస్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలు చూపించేవాడు. "జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని గొప్ప బౌలర్లలో ఒకడు. అతడికి అద్భుతమైన బౌలింగ్ యాక్షన్ ఉంది. మంచి వేగంతో కూడా బౌలింగ్ చేయగలడు. అయితే 90లలో ఆడిన బౌలర్లను ఇప్పుడు ఉన్న బౌలర్లతో పోల్చడం సరికాదు. అతను కుడిచేతి వాటం బౌలర్, నేను ఎడమచేతి వాటం బౌలర్‌ని. అతడితో నన్ను ఎలా పోలుస్తారు. బుమ్రా బౌలింగ్ యాక్షన్ వేరు, నా బౌలింగ్ యాక్షన్ వేరు. సోషల్ మీడియాలో ఇటువంటి చర్చలు నేను తరుచుగా చూస్తున్నాను. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడిలా ఉంది. ఈ మాజీ క్రికెటర్ల చర్చలను నేను పట్టించుకోను. బుమ్రా కూడా పట్టించుకోడు. ఈ తరంలో బుమ్రా గొప్ప బౌలర్. మా జనరేషన్‌లో మా స్థాయికి తగ్గట్టు మేము రాణించాము. కాబట్టి రెండు తరాలను పోల్చాల్సిన అవసరం లేదని జియో న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అక్రమ్ పేర్కొన్నాడు.

## స్పోర్ట్స్

### 'ఆసియా కప్-2025లోనూ అతడిని ఆడించరు.. మళ్లీ బెంచ్ మీదే'



టీమిండియాకు దొరికిన అదురైన లెఫ్టార్మ్ స్పిన్నర్లలో కుల్దీప్ యాదవ్ ఒకడు. అండర్-19 ప్రపంచకప్-2014లో భారత్ తరఫున ఆరు ఇన్నింగ్స్‌లో పద్నాలుగు వికెట్లు కూల్చి వెలుగులోకి వచ్చాడీ కాన్పూర్ 'కుర్రాడు'. ఆ తర్వాత దేశీ క్రికెట్లో, ఐపీఎల్‌లో రాణించి టీమిండియాకు ఆడే అవకాశం దక్కించుకున్నాడు. చైనామన్ స్పిన్నర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న కుల్దీప్ యాదవ్.. ఇప్పటికే మ్యాచ్ విన్నర్‌గా నిరూపించుకున్నాడు. గతేడాది సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ను భారత్ 4-1తో గెలవడంలో కుల్దీప్‌ది కీలక పాత్ర. అదే విధంగా.. టీ20 ప్రపంచకప్-2024, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 టైటిళ్లను టీమిండియా సొంతం చేసుకోవడంలోనూ అతడు కీలకంగా వ్యవహరించాడు. అయినప్పటికీ చాన్నాళ్లుగా కుల్దీప్ బెంచ్‌కే పరిమితమవుతున్నాడు. ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఐదు టెస్టుల్లోనూ అతడికి ఆడే అవకాశం రాలేదు. మార్చిలో చివరగా టీమిండియాకు ఆడిన కుల్దీప్ యాదవ్.. ఆసియా కప్-2025 టోర్నమెంట్‌తో పునరాగమనం చేసే అవకాశం ఉంది.

**ఇంగ్లండ్‌లో ఆడిస్తే గెలిచేవాళ్లం**

అయితే, ఈ టీ20 టోర్నీలోనూ కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశం ఉందని.. భారత మాజీ స్పిన్నర్ మణిందర్ సింగ్ అంటున్నాడు. "ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో కుల్దీప్ యాదవ్‌ను ఆడించి ఉంటే.. టీమిండియా 3-1తో గెలిచేది. కుల్దీప్ లాంటి బౌలర్లు అరుదుగా ఉంటారు. ఇంగ్లిష్ బ్యాటర్లు అతడి బౌలింగ్‌లో ఇబ్బందిపడేవారు. అతడి గూగ్లీలను వాళ్లు రీడ్ చేయలేకపోయేవారు. తొలి టెస్టులో వాళ్లు 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించారు. ఆ సమయంలో కుల్దీప్ గనుక మైదానంలో ఉండి ఉంటే ఇలా జరిగేదే కాదు. ఈసారి కూడా బెంచ్ మీదే!

ఇక ఆసియా కప్ టోర్నీలోనూ ఇద్దరు స్పిన్నర్లను మాత్రమే ఆడించాలని భావిస్తే.. మేనేజ్‌మెంట్ కుల్దీప్ యాదవ్‌ను ఈసారి కూడా పక్కనపెట్టవచ్చు. వరుణ్ చక్రవర్తిని ఆడిస్తారు. బ్యాటింగ్ కూడా చేయగలడు కాబట్టి అక్షర్ పటేల్‌ను తీసుకుంటారు" అని మణిందర్ సింగ్ ఇండియా టుడేతో పేర్కొన్నాడు. కాగా సెప్టెంబరు 9- 28 వరకు యూఏఈ వేదికగా ఆసియా కప్ టోర్నీ నిర్వహణకు షెడ్యూల్ ఖరారైంది. ఇదిలా ఉంటే.. చివరగా ఇంగ్లండ్‌లో పర్యటించిన టీమిండియా ఆండర్సన్- టెండుల్కర్ ట్రోఫీని 2-2తో సమం చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ టూర్‌తోనే శుబ్‌మన్ గిల్ టీమిండియా టెస్టు సారథిగా ప్రయాణం ఆరంభించాడు. బౌలింగ్ దళంలో పేసర్లు మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, ప్రసిద్ కృష్ణ కీలకంగా వ్యవహరించగా.. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా సత్తా చాటాడు.



## 'మట్టి కుస్తీ'కి సీక్వెల్‌ను ప్రకటించిన విష్ణు విశాల్

తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'గట్ట కుస్తీ' (తెలుగులో మట్టి కుస్తీ) స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం 2022లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాకి సీక్వెల్‌ను ప్రకటించారు మేకర్స్. కథానాయకుడు విష్ణు విశాల్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సినిమాకి 'గట్ట కుస్తీ 2' అని పేరు పెట్టారు. దీనికి సంబంధించిన ఒక అనౌన్స్‌మెంట్ వీడియోను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. 'గట్ట కుస్తీ' సినిమాకు దర్శకత్వం వహించిన చెల్లా అయ్యావు ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతుండగా.. మొదటి భాగంలో నటించిన విష్ణు విశాల్, ఐశ్వర్య లక్ష్మీ ఈ సీక్వెల్‌లో కూడా ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే, కరుణాస్, మునీష్కాంత్, కాళీ వెంకట్ వంటి నటులు కూడా ఇందులో కొనసాగనున్నారు. విష్ణు విశాల్ తన సొంత నిర్మాణ సంస్థ 'విష్ణు విశాల్ స్టూడియోస్'తో పాటు 'వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్'తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## 'ఓజీ' కొత్త గ్లింప్స్.. విలన్ పాత్ర పరిచయం

'ఓజీ' సినిమా నుంచి కొత్త గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉదయం.. కారుపై ఓజీ కూర్చున్న ఓ కొత్త లుక్ రిలీజ్ చేశారు. ఇప్పుడు గ్లింప్స్ వీడియో విడుదల చేశారు. ఇందులో విలన్ పాత్రధారిని పరిచయం చేశారు. అతడి పాత్ర పేరు ఓమి. బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ ఈ రోల్ చేశాడు. సదరు పాత్రతో గ్లింప్స్ చివరలో హ్యాపీ బర్త్ డే ఓజీ అని చెప్పించారు. అంతా బాగానే ఉంది గానీ పవన్ పుట్టినరోజు సందర్భంగా అతడిని హైలైట్ చేసే గ్లింప్స్ లాంటిది పడితే అభిమానులు కాస్త ఖుషీ అయ్యేవారు. అలా కాకుండా హీరో కంటే విలన్ పాత్రకు ఎక్కువ ఎలివేషన్స్ ఇచ్చేలా గ్లింప్స్ రిలీజ్ చేయడం కాస్త విచిత్రంగా అనిపించింది. ఎప్పటిలానే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, విజువల్స్ బాగున్నాయి. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామాని ఈ నెల 25న థియేటర్లలో రిలీజ్ చేయనున్నారు. సుజీత్ దర్శకుడు కాగా తమన్ సంగీతమందించాడు. డీవీవీ దానయ్య నిర్మాతగా వ్యవహరించారు. ప్రస్తుతం ఈ సినిమాకు అభిమానుల్లో బజ్ గట్టిగానే ఉంది. పవన్ గత చిత్రం 'హరిహర వీరమల్లు' దారుణంగా ఫెయిల్ అవడంతో ఈ మూవీపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి?



## సెకండ్ పార్ట్‌లో హీరో అతడే.. మెయిన్ విలన్ క్లూ

గత వీకెండ్‌లో మూడు నాలుగు తెలుగు సినిమాలు రిలీజైతే వాటిలో కొన్నింటికి పాజిటివ్ టాక్ వచ్చింది. కానీ జనాలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించట్లేదు. మరోవైపు మలయాళ డబ్బింగ్ మూవీ 'కొత్త లోక'కి తెలుగులో ఓ మాదిరి రెస్పాన్స్ వచ్చింది. మెట్రో సిటీల్లో ఆదివారం వరకు మంచి ఆక్యుపెన్సీ చూపించింది. తొలి నుంచి ఇది సూపర్ హీరో తరహా యూనివర్స్ అని చెప్పిన టీమ్.. ఇప్పుడు మరిన్ని ఆసక్తికర విషయాల్ని రివీల్ చేసింది. మనం పురాణాల్లో విన్న యక్షిణి పాత్రని తీసుకుని, దానికి సూపర్ పవర్స్ జోడించి 'కొత్త లోక' సినిమాని తీశారు. కల్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్ చేసింది. బడ్జెట్ కూడా రూ.35-40 కోట్ల మధ్యనే అని టాక్. అయితే ఇంత తక్కువ బడ్జెట్ పెట్టి ఈ రేంజు ఔట్ పుట్ చూపించడంపై ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. సినిమా పాజిటివ్ టాక్ రావడంతో పాటు రూ.60-70 కోట్ల వరకు కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంటే లాభాల్లోకి ఎంటరైనట్లే. తాజాగా ఈ చిత్రానికి వస్తున్న ఆదరణ గురించి మాట్లాడిన దర్శకుడు డొమినిక్ అరుణ్.. ఈ మూవీ ఫ్రాంచైజీలో మొత్తం ఐదు పార్ట్స్ ఉంటాయని చెప్పుకొచ్చాడు. అలానే 'కొత్త లోక' సినిమా ప్రారంభంలోనే మెయిన్ విలన్ ఎవరనేది హింట్ ఇచ్చామని పేర్కొన్నాడు. ఐదు భాగాలకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ అంతా షూటింగ్ మొదలవకముందే పూర్తి చేశామని క్లారిటీ ఇచ్చాడు. ఈ మూవీలో అతిథి పాత్రలో కనిపించి ఆకట్టుకున్న టొవినో థామస్.. రెండో పార్ట్‌లో లీడ్ రోల్ చేస్తాడనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే 'కొత్త లోక' తొలి పార్ట్ చివరలో దుల్కర్ సల్మాన్ కూడా కనిపించాడు. రాబోయే పార్ట్స్‌లో ఏదో ఒకదానిలో దుల్కర్ కూడా కచ్చితంగా ఉండటం గ్యారంటీ. ఇప్పటివరకు కమర్షియల్‌గా గుర్తింపు తెచ్చుకున్న కల్యాణి.. ఈ సినిమాతో మరింతగా క్రేజ్ సంపాదిస్తుండటం విశేషం.



## బెల్లంకొండ సినిమా వాయిదా.. కానీ

తెలుగులో ఒకప్పుడు వరుసగా సినిమాలు చేస్తూ.. అప్పుడప్పుడూ విజయాలు అందుకుంటూ కెరీర్‌ను బాగానే ముందుకు తీసుకెళ్లాడు బెల్లంకొండ శ్రీనివాస్. కానీ మధ్యలో 'ఛత్రపతి' బాలీవుడ్ రీమేక్‌లో నటించడం తన కెరీర్‌కు పెద్ద డ్యామేజీ అయింది. ఆ సినిమా హిందీలో సరిగా ఆడలేదు. పైగా తెలుగులో బాగా గ్యాప్ వచ్చింది. ఈ విరామం తర్వాత 'భైరవం' చిత్రంలో నటిస్తే అది నిరాశపరిచింది. ఐతే తన కొత్త చిత్రం 'కిష్కింధపురి' మీద బెల్లంకొండ శ్రీనివాస్ చాలా నమ్మకంగా ఉన్నాడు. కార్తికేయతో 'చావు కబురు చల్లగా' సినిమా తీసిన కౌశిక్ పెగల్లపాటి ఈ చిత్రాన్ని రూపొందించాడు. ఇది డివైన్ ఎలిమెంట్స్‌తో ముడిపడ్డ ఫాంటసీ హార్రర్ మూవీ. దీని టీజర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. 'రాక్షసుడు' తర్వాత శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ కలిసి నటించిన చిత్రమిది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 12న 'కిష్కింధపురి' రిలీజ్ కావాలి. ఐతే అదే రోజు 'మిరాయ్' భారీ అంచనాల మధ్య రిలీజవుతుండడంతో దానికి పోటీగా వెళ్లకపోవడం మంచిదే అన్న సందేహాలు కలిగాయి. రిలీజ్ డేట్ మార్చక తప్పదని అనుకున్నారు. ఆ ప్రకారమే 'కిష్కింధపురి' వాయిదా పడింది. అలా అని వారం, రెండు వారాలేమీ పోస్ట్ పోన్ చేయలేదు. ఒక్క రోజు ఆలస్యంగా సెప్టెంబరు 13న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. 13న అన్నది హార్రర్ చిత్రాలకు సెంటిమెంటుగా కలిసొచ్చే డేట్. హార్రర్ చిత్రాల టైటిళ్లు కూడా ఈ నంబర్‌తో పెడుతుంటారు. '13 బి' అందుకు ఉదాహరణ.

## సరికొత్త అందాలతో మెరిసిన ఖుషి కపూర్



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512